APBIL/26/A4072.

గోదావరి భవిష్యత్

# వార్త

గోదావరి స్పెషల్ బులిటెన్

తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 54 జూలై 16 గురువారం 2026 పేజీలు : 8 వెల : 2 రూ.

## రూ.2.19 లక్షల కోట్ల విలువైన 7 కీలక ప్రాజెక్టులకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం

ఢిల్లీ, : భారతదేశ పారిశ్రామిక, మౌలిక సదుపాయాల రంగాలను మరింత బలోపేతం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం బుధవారం అత్యంత కీలకమైన నిర్ణయాలు తీసుకుంది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో మొత్తం రూ.2,19,353 కోట్ల విలువైన ఏడు భారీ ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. దేశాన్ని సెమీకండక్టర్ల తయారీలో గ్లోబల్ హబ్‌గా మార్చడం, మొబైల్ ఉత్పాదనను పెంచడం, ఎరువుల రంగంలో స్వయంసమృద్ధి సాధించడంతో పాటు వారణాసిలో ప్రతిష్ఠాత్మక ఇన్‌ఫ్రా ప్రాజెక్టులకు ఈ సమావేశంలో గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. క్యాబినెట్ భేటీ అనంతరం కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ వివరాలను మీడియాకు వెల్లడించారు.

## ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్: ప్రపంచ నం.1కు అడుగు దూరంలో గిల్

వన్డే ర్యాంకింగ్స్ జాబితాను ఐసీసీ తాజాగా విడుదల చేసింది. ఇంగ్లండ్‌పై తొలి వన్డేలో 80 పరుగులు చేసిన భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఈ ర్యాంకింగ్స్‌లో భారీ లాభం పొందాడు. 12 రేటింగ్ పాయింట్లు పెంచుకుని గిల్(803) ఈ జాబితాలో రెండో స్థానానికి ఎగబాకాడు. ప్రపంచ నంబర్ 1 స్థానానికి అడుగు దూరంలో నిలిచాడు. ప్రస్తుతం ఈ జాబితాలో న్యూజిలాండ్ స్టార్ ప్లేయర్ డారిల్ మిచెల్(814) అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. అతడి కంటే గిల్ కేవలం 11 పాయింట్ల తేడాతో మాత్రమే వెనుకబడి ఉన్నాడు. టీమిండియా స్టార్ ప్లేయర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ మూడు, నాలుగో స్థానాల్లో కొనసాగుతున్నారు.

# పోక్సో చట్టం సమర్థవంతంగా అమలు చేయండి

### ఏపీ డిప్యూటీ సీఎం పవన్



అమరావతి, : తెలంగాణలో పోక్సో చట్టం సమర్థవంతంగా అమలు చేయడానికి తక్షణం చర్యలు చేపట్టాలని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కోరారు. ఈ మేరకు బుధవారం జనసేన పార్టీ తరఫున తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి ఆయన లేఖ రాశారు. పోక్సో కేసుల దర్యాప్తు, బాధితుల రక్షణకు సంబంధించిన పలు అంశాలపై ఆ లేఖలో ఏపీ డిప్యూటీ సీఎం ప్రత్యేక సూచనలు చేశారు. అలాగే ఈ కేసుల దర్యాప్తు 60 నుంచి 90 రోజుల్లో పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. బాధితులకు పూర్తి రక్షణ కల్పించే వ్యవస్థ ఏర్పాటు చేయాలని ఆ లేఖలో ఏపీ డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. ఈ కేసుల్లో బెయిల్‌ను గట్టిగా వ్యతిరేకించాలని పేర్కొన్నారు. బాధితులను బెదిరించే నిందితులపై కఠిన నిఘా అవసరమని అభిప్రాయపడ్డారు. బాధితులకు వైద్య పరీక్షలు 24 గంటల్లో పూర్తి చేయాలని ప్రతిపాదించారు. ఫోరెన్సిక్, డీఎన్ఏ ఆధారాలను త్వరితగతిన సేకరించాలని సూచించారు. ప్రతి జిల్లాలో ప్రత్యేక పోక్సో మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని పవన్ కల్యాణ్ కోరారు. పోక్సో కేసులపై జిల్లా, రాష్ట్ర స్థాయిలో నెల వారీ సమీక్షలు నిర్వహించాలని అన్నారు. ఈ కేసుల్లో ఆలస్యం చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పాఠశాలలు, హాస్టళ్లు, ప్రార్థనా స్థలాల్లో తప్పనిసరి రిపోర్టింగ్ విధానం ఉండాలని ఈ లేఖలో తెలంగాణ సీఎం రేవంత్‌ను ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కోరారు.

# ముద్రగడ పాడె మోసిన జగన్.. తీవ్ర భావోద్వేగం




కాపు ఉద్యమనేత, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం అంత్యక్రియలు పూర్తయ్యాయి. కాకినాడ జిల్లా కిర్లంపూడిలో ముద్రగడ ఇంటి ఆవరణలోనే ఆయన అంతిమ సంస్కారాలను నిర్వహించారు. హిందూ సంప్రదాయం మధ్య జరిగిన ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధువులు, వైసీపీ నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పార్టీ అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి భీమవరం పర్యటన ముగించుకుని మధ్యాహ్నం 3 గంటల సమయానికి కిర్లంపూడి చేరుకున్న తర్వాత ముద్రగడ అంతిమ సంస్కారాలు మొదలుపెట్టారు. ముద్రగడ పాడెను మోసిన మాజీ సీఎం జగన్ పార్టీ నేతకు ఘనంగా వీడ్కోలు పలికారు ముద్రగడ అంత్యక్రియలలో వైసీపీ నేతలు వందల సంఖ్యలో పాల్గొన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ స్వయంగా ముద్రగడ పాడె మోసి ఆయనపై అభిమానం, గౌరవం చాటుకున్నారు. జగన్ తోపాటు వైసీపీకి చెందిన పలువురు కీలక నాయకులు ముద్రగడ పాడె మోసేందుకు భుజం కలిపారు. దివంగత నేతను కడసారి చూసేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వైసీపీ నేతలు తరలివచ్చారు. అభిమాన నేతకు కన్నీటితో వీడ్కోలు పలికారు. షెడ్యూల్ ప్రకారం భీమవరంలో పర్యటన ముగించుకున్న అనంతరం మాజీ ముఖ్యమంత్రి కిర్లంపూడి చేరుకున్నారు. ముందుగా భీమవరం నుంచి జగ్గంపేట వరకు హెలికాప్టర్ లో వచ్చిన జగన్ అక్కడి నుంచి కారులో కిర్లంపూడి వెళ్లారు. ముద్రగడ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. అనంతరం కొద్దిసేపు కుటుంబ సభ్యులతో మాట్లాడి సానుభూతి వ్యక్తం చేశారు. ముద్రగడ కుటుంబ్శికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ముద్రగడ ఇంటి ఆవరణలో అంత్యక్రియలు చేయగా, సంప్రదాయం ప్రకారం కార్యక్రమం పూర్తయ్యే వరకు మాజీ ముఖ్యమంత్రి జగన్ అక్కడే ఉన్నారు. ముద్రగడ అంత్యక్రియల్లో పాల్గొనడమే కాకుండా ఆయన పాడె మోయడం ద్వారా జగన్ తన అభిమానాన్ని చాటుకున్నారని అంటున్నారు. గతంలో ఎప్పుడు కూడా మాజీ సీఎం జగన్ ఈ తరహా కార్యక్రమాల్లో పాల్గొన్న దాఖలాలు లేవని వైసీపీ నేతలు చెబుతున్నారు. పార్టీలో ముద్రగడకు ఎంతటి ప్రాధాన్యం ఉందో ఈ ఘటన ద్వారా అర్థమవుతోందని అంటున్నారు. కిర్లంపూడిలో ముద్రగడ ఇంటికి వెళ్లడమే కాకుండా, పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రత్యేక సంతాప సభ ఏర్పాటు చేయడం ద్వారా సీనియర్ నేతకు ఘన నివాళులర్పించారని వ్యాఖ్యానిస్తున్నారు.

# పీఓకేలో పతాకస్థాయికి ఉద్రిక్తతలు



పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉద్రిక్తతలు పతాకస్థాయికి చేరుకున్నాయి. పాక్ ప్రభుత్వ అణచివేత చర్యలను నిరసిస్తూ పీఓకేలోని జాయింట్ యాక్షన్ కమిటీ భారీ నిరసన ర్యాలీకి పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో అప్రమత్తమైన పాక్ ప్రభుత్వం 4 వేల మంది భద్రతా సిబ్బందిని వివిధ నగరాలు, టౌన్‌లల్లో మోహరించింది. మీడియా సిబ్బందిపై కూడా నిషేధించింది. రవాల్ కోట్ నుంచి ముజఫరాబాద్ వరకూ 40 వేల మందితో భారీ నిరసన ర్యాలీకి జేఏఏసీ పిలుపునిచ్చినట్టు తెలుస్తోంది. దీంతో, ప్రభుత్వం ఈ ర్యాలీని అడ్డుకునేందుకు భారీ స్థాయిలో రేంజర్లు, పోలీసు బలగాలను మోహరించింది. గత కొన్ని నెలలుగా పీఓకే నిరసనలతో అట్టుడుకుతున్న విషయం తెలిసిందే. పీఓకే చట్టసభలో స్థానికుల ప్రాతినిధ్యానికి గండిపడేలా ప్రభుత్వం పాక్ వాసులను ఎమ్మెల్యే సీట్లకు నామినేట్ చేయడంతో మొదలైన నిరసనలు అంతకంతకూ తీవ్రరూపం దాలుస్తూ ప్రభుత్వానికి కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. నిరసనలపై ఉక్కుపాదం మోపేందుకు ప్రభుత్వం అరెస్టులు, ఇంటర్నెట్‌షట్‌డౌన్‌లు, భద్రతా దళాల మోహరింపులతో పరిస్థితిని అదుపు చేసేందుకు ప్రయత్నిస్తున్నా ఆశించిన ఫలితంగా లేకపోగా పరిస్థితి మరింత దిగజారుతోంది. మంగళవారం జరిగిన నిరసనల్లో ఏకంగా 12 మంది మరణించారు. ఈ ఘటనలపై స్పందించిన భారత్ పాక్ ప్రభుత్వ తీరును ఎండగట్టింది. దశాబ్దాల తరబడి అణచివేతకు ఈ నిరసనలు ప్రతిబింబమని వ్యాఖ్యానించింది.

# మమతా బెనర్జీకి మరో ఎదురుదెబ్బ

## రెబల్ తృణమూల్ వర్గంలో చేరిన మదన్ మిత్ర




కోల్‌కతా : పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో మరో పెను సంచలనం నమోదైంది. మాజీ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీకి కోలుకోలేని విధంగా గట్టి షాక్ తగిలింది. టీఎంసీలో కీలక నేత, మమతా బెనర్జీకి అత్యంత సన్నిహితుడిగా పేరుగాంచిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే మదన్ మిత్ర పార్టీకి గుడ్‌బై చెప్పారు. రీతాబ్రతా బెనర్జీ నేతృత్వంలోని తిరుగుబాటు టీఎంసీ వర్గంలో ఆయన చేరడం బెంగాల్ రాజకీయ వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతోంది. కమర్హాతి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మిత్ర పార్టీని వీడుతూ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు బెంగాల్ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. మమతా బెనర్జీ మేనల్లుడు అభిషేక్ బెనర్జీ లక్ష్యంగా ఆయన తీవ్ర విమర్శలు గుప్పించారు. 'పార్టీ నాశనమైపోతోంది.. పడవ మునిగిపోతోంది. ప్రజలు చనిపోతున్నారు. అయినా సరే, అభిషేక్ బెనర్జీని ఎలాగైనా కాపాడుకోవాలనే ధోరణిలోనే పార్టీ నిర్ణయాలు ఉన్నాయి. అభిషేక్ కనీసం ఆరు నెలలు లేదా ఏడాది పాటు పక్కకు తప్పుకోవాలని, పార్టీని మేము నిర్మిస్తామని స్వయంగా ఆయనకే సూచించాను. కానీ ఆయన దానికి నిరాకరించారు. పార్టీ అందరిదీ కాకుండా.. కేవలం అభిషేక్ బెనర్జీ చుట్టూనే తిరుగుతోంది.' అంటూ మదన్ మిత్ర సంచలన ఆరోపణలు గుప్పించారు. తన రాజీనామాపై స్పందిస్తూ, 'తాను ప్రస్తుతం సాంకేతికంగా ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ, కార్యాచరణ పరంగా తృణమూల్‌తో అన్ని బంధాలనూ తెంచుకున్నానని' స్పష్టం చేశారు. అలాగే మమతా బెనర్జీకి సవాల్ విసురుతూ... 'ఇదొక మారథాన్ లాంటిది. రేసులో ఏ గుర్రం ముందుకెళ్తుందో కాలమే నిర్ణయిస్తుంది' అని వ్యాఖ్యానించారు.

# ఎన్డీయే గూటికి స్టాలిన్... మంతనాలు స్టార్ట్ ?




జాతీయ రాజకీయాల్లో కీలక మార్పులు సంభవిస్తున్నారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఈ నెల 20 నుంచి మొదలవుతున్నాయి. ఈసారి వర్షాకాల సమావేశాలు వాడిగా వేడిగా జరిగే అవకాశాలు ఉన్నాయి. అదే సమయంలో దేశంలో రాజకీయ ప్రకంపనలు కూడా పెద్ద ఎత్తున సంభవించే అవకాశాలు ఉన్నాయని భావిస్తున్నారు. మార్చి ఏప్రిల్ లో జరిగిన బడ్జెట్ సెషన్ లో లోక్ సభలో ఉన్న రాజకీయానికి కేవలం మూడు నెలల వ్యవధిలోనే భారీ మార్పు వర్షాకాల సెషన్ లో కనిపిస్తుంది అని అంటున్నారు. ఆ వైపున ఉన్న వారు ఈ వైపునకు వస్తారు అని అంటున్నారు. అందులో అందరినీ ఆకర్షిస్తోంది డీఎంకే వైఖరి. ఆనాడు అపొజిషన్ లో ఇండియా బ్లాక్ లో ఉంటూ ఎన్డీయే ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించి మహిళా బిల్లుని అడ్డుకున్న డీఎంకే ఈసారి రైనీ సీజన్ లో ఏమి చేస్తుంది అన్నది అతి పెద్ద చర్చగా ముందుకు వస్తోంది. ఇపుడు అందరి చూపూ స్టాలిన్ మీదనే ఉంది. ఆయన ఇండియా కూటమిలో అతి ముఖ్య నాయకుడిగా ఉంటూ వచ్చారు. లోక్ సభలో 22 మంది రాజ్యసభలో 8 మంది దాకా ఎంపీలతో పెద్ద పార్టీగా ఉన్న డీఎంకే తమిళనాడు ఎన్నికల తరువాత ఇండియా బ్లాక్ కి దూరం అయింది. విజయ్ కి కాంగ్రెస్ మద్దతు ఇవ్వాలని తీసుకున్న నిర్ణయంతో డీఎంకే కూడా తన వైఖరిని మార్చుకుంది. కాంగ్రెస్ కి దూరం అని మొదట్లో చెప్పిన డీఎంకే ఇపుడు ఎన్డీయే కూటమికి చేరువ అవుతోంది అని హస్తినలో జోరుగా ప్రచారం సాగుతోంది. న్యూట్రల్ గా ఉంటూ పాలిటిక్స్ చేయడం కష్టం కాబట్టి డీఎంకే ఎన్డీయే వైపు ఉండాలని చూస్తోంది అని అంటున్నారు ఎన్డీయే పెద్దలకు టచ్ లో : ఇదిలా ఉంటే డీఎంకే అధినేత తమిళనాడు మాజీ సీఎం స్టాలిన్ ఢిల్లీలోని ఎన్డీయే పెద్దలతో సంప్రదింపులు జరుపుతున్నట్లుగా పెద్ద ఎత్తున ప్రచారం సాగుతోంది. రాజకీయాలో అభిమానాలు అన్నవి ఉండవని అవసరాలే ఉంటాయని ఎపుడూ రుజువు అవుతున్న విషయం. ఇక డీఎంకే విషయానికి వస్తే ఎన్డీయేలో గతంలో ఉంటూ మిత్రపక్షంగా పనిచేసింది. ఇపుడు కూడా డీఎంకే ఎన్డీయే సైడ్ తీసుకుంటే రాజకీయంగా అది సంచలనం అయినా రాజకీయలలో సాధారణంగానే చెప్పుకుంటున్నారు. ఇక డీఎంకే కనుక ఎన్డీయే వైపు వస్తే దేశ రాజకీయాలు అమాంతం మారిపోతాయని అంటున్నారు. ఎందుకంటే డీఎంకేకు లోక్ సభలో 22 మంది ఎంపీలు ఉంటే రాజ్యసభలో ఎనిమిది మంది ఉన్నారు. అంటే మొత్తంగా ముప్పై మంది ఎంపీలు అన్న మాట. ఈ బలం కనుక ఎన్డీయేకు సమకూరితే కచ్చితంగా ఎన్డీయేకు ఏనుగంత బలం వస్తుంది. రాజ్యాంగ సవరణలకు అవకాశం ఉన్న బిల్లులను సునాయాసంగా పార్లమెంట్ లో అమలు చేసుకుంటుంది అని అంటున్నారు. ఏకంగా పార్లమెంట్ లో మూడింట రెండు వంతుల బలం కూడా సమకూరుతుంది. అని గుర్తు చేస్తున్నారు.

# ఏపీ లో సర్ : ఇప్పటికి 26 లక్షల ఓట్లు లేనట్లే !



ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ సర్ ప్రక్రియ గత నెల రోజులుగా ఏపీలో సాగుతోంది. ఇప్పటికి చాలా మటుకు పూర్తి అయినా ఇంకా కొంత శాతం ఉంది దాంతో కేంద్ర ఎన్నికల సంఘానికి గడువు పెంచమని కోరుతూ ఏపీ ఎన్నికల ప్రధానాధికారి వివేక్ యాదవ్. లేఖ రాయడం దానికి సానుకూలంగా స్పందించి కేంద్ర ఎన్నికల సంఘం మరో పది రోజుల గడువు పెంచడం జరిగిపోయాయి. దీంతో ఏపీలో సర్ ప్రక్రియ మరింత ముమ్మరం కానుంది. ఇదిలా ఉంటే గత ముప్పయి రోజులుగా ఏపీలో సర్ ప్రక్రియ ద్వారా పెద్ద ఎత్తున కసరత్తు జరిగినట్లుగా అధికారులు తెలిపారు. ఇక ఏపీలో వివిధ రాజకీయ పార్టీల విజ్ఞప్తి మేరకు సర్ గడువు పొడిగించాలని రాష్ట్ర ఈసీ కేంద్ర ఈసీని కోరింది. అయితే ఇంకా 12 శాతం మేర ఏపీలో సర్ ప్రక్రియ పూర్తి కావాల్సి ఉంది అని అంటున్నారు. ఇప్పటికి అయితే 88 శాతం దాకా సర్ ప్రక్రియ పూర్తయిందని రాష్ట్ర ఈసీ వర్గాలు తెలిపాయి. చురుకుగా సర్ కొనసాగుతోందని వివరించారు. ఎక్కడికక్కడ బీఎల్వోలు చురుకుగా పనిచేస్తూ ఓటర్లను కలసి ఎన్యూమరేషన్ ఫామ్స్ పంపిణీతో పాటు పూర్తి చేయించిన వాటిని కూడా డిజిటలైజేషన్ చేయిస్తున్నారు అని ఎన్నికల సంఘం అధికారులు తెలిపారు. ఏపీ వరకూ చూస్తే మొత్తం ఓటర్లు 4 కోట్ల 16 లక్షల 26 వేల 144 మంది ఉన్నారని ఒక లెక్క తేలింది. వీరందరికీ ఎన్యూమరేషన్ ఫామ్స్ పంపిణీ పూర్తిగా జరిగింది అని ఈసీ వర్గాలు వెల్లడించాయి. ఇక ఇందులో చూస్తే మూడు కోట్ల 69 లక్షల 50 వేల 812 మంది ఓటర్ల డిజిటలైజేషన్ కూడా జూలై 14 నాటికి పూర్తి అయింది అని చెబుతున్నారు. అదే సమయంలో పెండింగ్‌లో 1.67 శాతం ఎన్యుమరేషన్ ఫామ్స్ ఉన్నాయని అంటున్నారు. ఇవి కూడా తొందరలోనే డిజిటలైజేషన్ జరుగుతాయని అంటున్నారు. ఏపీలో జరుగుతున్న సర్ ప్రక్రియ ద్వారా తేటతెల్లమైనది ఏంటి అంటే రాష్ట్రంలో ఏకంగా 14 లక్షల 19 వేల 644 మంది ఓటర్లు చనిపోయినట్టుగా ఎన్నికల అధికారులు గుర్తించారు.అన్నది. దాంతో వీరి ఓట్లు ఇక చేర్చినవి ఆటోమెటిక్ గా డిలీట్ అవుతాయని చెబుతున్నారు. అంతే కాదు ఏపీ నుంచి వివిధ రాష్ట్రాలు ఇతర ప్రాంతాలు దేశాలలో ఉద్యోగ వ్యాపార ఉపాధి అవకాశాల కోసం వెళ్ళిన వారు ఏపీలో ఓటర్ల జాబితాలో ఇక కనిపించరు అని అంటున్నారు. అలా తమకు ఓటు అక్కరలేదు అని కచ్చితంగా చెప్పిన వారి లెక్క కూడా భారీగానే ఉంది. ఇలా పర్మినెంట్‌గా షిఫ్ట్ అయిన ఓటర్లు 12 లక్షల 14 వేల 994 మందిగా ఎన్నికల సంఘం అధికారులు తేల్చారు. అంటే చనిపోయిన ఓట్లు ఇలా షిఫ్ట్ అయిన ఓట్లు కలిపి కూడితే అచ్చంగా 26 లక్షల ఓట్లుగా చెబుతున్నారు. మరో పది రోజుల పాటు ఏపీలో సర్ ప్రక్రియ సాగనుంది. దాంతో మరెంత మంది ఈ జాబితాలోకి వస్తారో చూడాల్సి ఉంది. ఏది ఏమైనా డబుల్ ఓటింగ్ అన్నది సర్ ప్రక్రియతో కట్ అయిందని అలాగే చనిపోయిన వారి ఓట్లు కూడా తీసేస్తున్నామని అధికారులు చెబుతున్నారు.

# 27వ డివిజన్‌లో కమిషనర్ ఆకస్మిక తనిఖీ

**సమస్యల తక్షణ పరిష్కారానికి ఆదేశం ?**






కాకినాడ, జూలై 15: కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలోని 27వ డివిజన్‌కు చెందిన తిలక్ వీధి, దూది మిల్లు ఏరియా,సూర్యనారాయణపురం ప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ బుధవారం ఉదయం విస్తృతంగా పర్యటించగా స్థానిక టీడీపీ ఇంచార్జ్ కోడూరి కుమారస్వామి వార్డులోని డ్రైనేజీ, మంచినీరు, వీధిలైట్ల సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై కమిషనర్ సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేశారు. ప్రధాన ప్రవేశ మార్గంలోని డ్రైనేజీ కాలువ ప్లాస్టిక్ వ్యర్థాలు, మట్టితో పూడిపోవడాన్ని కమిషనర్ గమనించారు. ప్రత్యేక సిబ్బందిని రప్పించి కాలువలను పూర్తిగా శుభ్రం చేయించాలని మున్సిపల్ హెల్త్ ఆఫీసర్‌ను ఆదేశించారు. కాలువల్లో ప్లాస్టిక్ బాటిళ్లు, చెత్త వేయవద్దని ప్రజలను కోరారు. డివిజన్‌లో తాగునీటి సరఫరాపై స్థానికులను అడిగి తెలుసుకోగా, పెద్దగా సమస్యల్లేవని చెప్పారు. అయితే, ఒకచోట ఉన్న ట్యాప్ మరమ్మతును వెంటనే పూర్తి చేయాలని వాటర్ వర్క్స్ అధికారులను ఆదేశించారు. వీధి దీపాల వెలుతురు మరింత పెంచాలన్న స్థానికుల కోరికపై, అదనపు లైటింగ్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.?విద్యుత్ స్తంభాల వద్ద పొదల తొలగింపు: ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్తంభాల చుట్టూ ప్రమాదకరంగా పెరిగిన పొదలను విద్యుత్ శాఖ అధికారుల సమన్వయంతో వెంటనే తొలగించాలని సూచించారు.?ఖాళీ స్థలాల యజమానులకు నోటీసులు: ఖాళీ స్థలాల్లో కలుపు మొక్కల వల్ల పాముల సంచారం పెరుగుతోందన్న ఫిర్యాదుపై స్పందిస్తూ.. ఇప్పటికే సదరు యజమానులకు నోటీసులు ఇస్తున్నామని, అవసరమైతే వ్యవసాయ శాఖ అధికారులతో మాట్లాడి నివారణ చర్యలు చేపడతామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో 84 స్వచ్ఛ వాహనాల ద్వారా ప్రతిరోజూ ఇంటింటికీ చెత్త సేకరణ సమర్థవంతంగా సాగుతోందని, ప్రజలు తప్పనిసరిగా తడి, పొడి చెత్తను విడిగా అందించి నగర పరిశుభ్రతకు సహకరించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.?ఈ పర్యటనలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృధ్వి చరణ్, శానిటేషన్ సూపర్‌వైజర్ రాంబాబు, వాటర్ వర్క్స్ డీఈ లక్ష్మీనారాయణ, ఎలక్ట్రికల్ ఏఈ అర్జున్, కూటమి నాయకులు గదులు సాయిబాబా (స్టేట్ వెల్ఫేర్ బోర్డు మెంబర్), జనసేన అధ్యక్షులు అర్జున్ రాజు, టీడీపీ సీనియర్ నాయకులు దవులూరి భద్ర రావు, రొంగల బాలరాజు, ఊధా శ్రీను, తిలక్ స్ట్రీట్ శేఖర్, బూత్ ఇంచార్జ్ పట్నాల రాఘవమ్మ, గుడాల దేవి, బండారు వర, శ్రీకాకుళం పండు, కోడూరు నీలిమ, గ్రంధి అమర్, రాజాన అప్పారావు, బొచ్చా వాణి, శివ తదితరులు పాల్గొన్నారు.

## ముద్రగడ భౌతిక కాయాన్ని సందర్శించిన జ్యోతుల చంటిబాబు




కాపు ఉద్యమ నేత మాజీ మంత్రివర్యులు వైయస్సార్సీపి సభ్యులు శ్రీ ముద్రగడ పద్మనాభం గారి భౌతికకాయాన్ని సందర్శించి నుంచి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన మాజీ శాసనసభ్యుడు జ్యోతుల చంటిబాబు

# గోకవరం రైతులకు సూచన



గోకవరంజూలై 16 జి ఎస్ బి వార్త : ఖరీఫ్ పంట బీమాకు ఈ నెల 31వ తేదీలోపు రైతులందరూ చేయించుకోవాలని గోకులం వ్యవసాయ శాఖ అధికారిని పి రాజేశ్వరిబు ద వారం తెలిపారు. వరి ము నీ ము పంటలు సాగు చేసుకునే రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రకృతి వైపరీత్యాలు రీ త్య పంట నష్టపోకుండా ఉ ండేందుకు వరి పంటకు ఎకరాకు 570 రూపాయలు మినుము పంటకు ఎకరానికి 300 రూపాయలు చొప్పున ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించాలన్నారు

# ముద్రగడ పద్మనాభం పార్థివదేహానికి నివాళు లర్పించిన జ్యోతుల నవీన్



జగ్గంపేటజూలై 15 జి ఎస్ బి వార్త : మాజీ మంత్రి, సీనియర్ రాజకీయవేత్త, కాపు ఉ ద్యమ నేత ముద్రగడ పద్మనాభం మంగళవారం సాయంత్రం హైదరాబాదులో కన్నుమూశారు. బుధవారం ఉదయం ఆయన పార్థివదేహం కిర్లంపూడిలోని స్వగృహానికి చేరుకుంది. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ముద్రగడ స్వగృహానికి చేరుకుని ఆయన పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ముద్రగడ పద్మనాభం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ:విలువలతో కూడిన రాజకీయం: ముద్రగడ జీవితం ఆదర్శ రాజకీయానికి నిదర్శనం. పదవుల కోసం కాకుండా ప్రజల కోసం పనిచేసిన నాయకుడు. బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడారు. సామాజిక న్యాయానికి పెద్ద పీట వేశారు.– ఈ ప్రాంత అభివృద్ధి: కిర్లంపూడి, తూర్పుగోదావరి జిల్లా అభివృద్ధికి ఆయన చేసిన కృషి చిరస్థాయిగా నిలుస్తుంది. సీనియర్ మంత్రిగా సేవలు: మంత్రిగా ఉన్న సమయంలో ప్రజా సంక్షేమ పథకాల అమలులో కీలక పాత్ర పోషించారు. ఆదర్శవంతమైన నాయకత్వం: రాజకీయాల్లో సిద్ధాంతాలకు కట్టుబడి, ఎవరికీ తలవంచని వ్యక్తిత్వం కలిగిన నాయకుడు.ముద్రగడ మరణం రాష్ట్ర రాజకీయాల్లో తీరని లోటు. ఆయన సేవలు, పోరాటాలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని నవీన్ అన్నారు. ఆయన వెంట బుర్రి సత్తిబాబు, అనుకూల శ్రీకాంత్, తూము కుమార్, చదరం చంటిబాబు, బోధి రెడ్ల సుబ్బారావు, కుర్ల చినబాబు, గుడాల రాంబాబు, కాళ్ల వెంకటేష్, అడబాల రామాంజనేయులు, గండే కాశి, బొడ్డేటి సుమన్ తదితరులు ఉన్నారు.

# ముద్రగడ్డ మృతికి సంతాపం



జగ్గంపేట జూలై 15 జిఎస్బి వార్త : సామాజిక ఉద్యమ నాయకులు కాపు నాయకులు పార్లమెంట్ సభ్యులుగా అలాగే శాసనసభ్యులుగా మంత్రివర్యులుగా ఎనలేని కృషి చేసి రాజకీయంగా అనేక పోరాటాలు చేసి ఎవరు ఊహించని విధముగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని కాపుల మధ్యలో పెట్టించిన గొప్ప సామాజిక నాయకుడు అన్ని వర్గాలకు ఎనలేని కృషిచేసి గొప్ప నాయకుడిగా పేరుపొందిన ముద్రగడ పద్మనాభం గారికి మా ఘన నివాళు లు వారి కుటుంబానికి కుటుంబ సభ్యులందరికీ నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ బహుజన్ సమాజ్ పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్చార్జి జుత్తుక నాగేశ్వరరావు

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**ప్రధాని మోదీ స్ఫూర్తితో గోకవరంలో బీజేపీ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం**

**మండల బిజెపి అధ్యక్షుడు ఇనకోటి బాపన్న దొర**




గోకవరం జూలై 15 జి ఎస్ బి వార్త : పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని భావితరాలకు స్వచ్ఛమైన ప్రకృతిని అందించాలంటే ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించాలని బీజేపీ నాయకులు పిలుపునిచ్చారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్ఫూర్తితో, రాష్ట్ర అధ్యక్షులు పీ.వీ.ఎన్. మాధవ్, కాకినాడ జిల్లా అధ్యక్షులు బిక్కిని విశ్వేశ్వరరావు ఆదేశాల మేరకు గోకవరం మండల కేంద్రంలోని స్థానిక జూనియర్ కళాశాల ప్రాంగణంలో కూటమి ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు, విద్యార్థులతో కలిసి పలు రకాల మొక్కలను నాటారు. అనంతరం ఇనకోటి బాపన్న దొర ఆక్ట్ న్యూస్ తో మాట్లాడుతూ, పెరుగుతున్న కాలుష్యాన్ని నివారించేందుకు విస్తృతంగా మొక్కలు నాటడం అత్యంత అవసరమన్నారు. ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటి దానిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని సూచించారు. పర్యావరణ సమతుల్యతను కాపాడటం ద్వారా భావితరాలకు ఆరోగ్యకరమైన, సుసంపన్నమైన భవిష్యత్తును అందించవచ్చని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములై మొక్కల పెంపకాన్ని జీవితంలో ఒక బాధ్యతగా స్వీకరించాలని కోరారు. మాతృమూర్తికి వందనం అనే కార్యక్రమం ద్వారా ఈ మొక్కలు నాటే కార్యక్రమానికి మండల వ్యాప్తంగా చేపడుతున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో.. స్టేట్ కౌన్సిల్ మెంబర్ సత్తి వెంకట రెడ్డి , జిల్లా కార్యదర్శి కోన వెంకట సురేష్, బిజెపి సీనియర్ నాయకులు రైల్వే బోర్డ్ మెంబర్ బత్తుల వెంకన్న బాబు, మండల ప్రధాన కార్యదర్శి ముప్పిడి నాగేశ్వరరావు, ఎంఈఓ, చిమ్మరాజు దొర, జూనియర్ కళాశాల లెక్చరర్ సుధాకర్ రెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.....

# మరిడమ్మ సన్నిధిలో దాతల సేవలు...

పెద్దాపురం, జూలై 15, జి ఎస్ బి వార్త : పెద్దాపురం మరిడమ్మ అమ్మవారి ఆలయంలో దాతలు పలు సేవలను ఏర్పాటు చేస్తున్నట్టు ఆలయ కార్యనిర్వాహణాధికారిణి, దేవాదాయ సహాయ కమిషనర్ కె విజయలక్ష్మి చెప్పారు. ఆలయంలో జరుగుతున్న ఆషాడ మాస జాతర మహోత్సవాల్లో భాగంగా భారీగా భక్తులు తరలి వచ్చే అవకాశం ఉన్నందున వారికి అందించే సేవల్లో భాగంగా పెద్దాపురం పట్టణానికి చెందిన దాత తాళ్లూరి శేఖర్ ఆధ్వర్యంలో శాశ్వత ప్రాతిపదికన ప్రత్యేక మరుగుదొడ్లు ఏర్పాటు చేసినట్టు చెప్పారు. అలాగే ఉత్సవాల 45 రోజుల పాటు ఏరియా ఆసుపత్రి ఆధ్వర్యంలో 24 గంటల పాటు ప్రత్యేక ప్రథమ చికిత్స కేంద్రం ఏర్పాటు జరిగినట్టు చెప్పారు. ఇవి మాత్రమే కాకుండా భక్తులకు ప్రత్యేక ప్రసాదాలు అందించేందుకు పలు స్వచ్ఛందా సంస్థలు ముందుకు వస్తున్నట్టు చెప్పారు. మున్సిపాలిటీ నుంచి నిత్యం పారిశుధ్య చర్యలకు కమిషనర్ సిబ్బందిని, భద్రతా ఏర్పాట్లకు డి ఎస్పీ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందిని, విద్యుత్ సేవలకు ట్రాన్స్ కో ఇఇ ఆధ్వర్యంలో సిబ్బంది ఏర్పాటు, రెవెన్యూ శాఖ నుంచి ప్రోటోకాల్ కు సిబ్బంది ఏర్పాటు జరిగినట్టు ఆమె వివరించారు. ప్రతియేటా మాదిరిగా మరిన్ని సేవలు అవసరాన్ని బట్టి అందించేందుకు ముందుకు వస్తున్న దాతలందరకు ఆలయ అధికారిణి విజయలక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు.

# ముద్రగడ కు మాల మహానాడు సంఘ సభ్యులు ఘన నివాళులు



ఐ. పోలవరం జులై 15 ( జియస్ బి వార్త)ఐ పోలవరం మండల మాల మహానాడు అధ్యక్షుడు రేవు శ్రీను అధ్యక్షతన టీ కొత్తపల్లి గ్రామంలో మాజీ మంత్రివర్యులు కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం ఆకస్మిక మృతికి ఐ పోలవరం మండలం మాల మహానాడు తరుపున ఘన నివాళి తెలియజేస్తున్నామని ఐ.పోలవరం మండలం మాల మహానాడు నాయకులు తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన సేవలను పలువురు నాయకులు కొనియాడారు ముఖ్యంగా ఆయన కాపు గ్రామాల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని గౌరవిస్తూ విగ్రహాల్ని ప్రతిష్టించడం ఆయన గొప్ప ఆలోచన విధానానికీ గుర్తు అని సామాజికంగా ఎన్నో అంశాలపై పూల మతాలకతీతంగా ఎన్నో పోరాటాలు చేసిన మహోన్నత వ్యక్తిని ఆయన ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి పోలవరం మండలం మాల మహానాడు తెలియజేసింది... ఈ సమావేశంలోవడ్డి గౌతమ్ మూలపర్తి శ్రీను ఎలిపే రాజేష్ జన పెల్లి విప్లవ కుమార్ కెల్లా శ్రీను మాదేటిపండు పండు మురలీకృష్ణ పండు విజయకుమార్ సాధనాల బాబురావు నాగ బత్తుల రామకృష్ణ లోవరాజు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ముద్రగడ కు ఘన నివాళి

**మురమళ్ళలో పలువురు నాయకులు ఘన నివాళులు అర్పించారు**



ఐ.పోలవరం జులై 15( జియస్ బి వార్త) మురమళ్ల గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న మాణిక్యాంబ సెంటర్‌లో ముద్రగడ పద్మనాభం సంస్మరణ సభను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు నాయకులు, అభిమానులు, స్థానికులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సంస్మరణ సభలో కాపు నాయకుడు ధూళిపూడి చక్రం మాట్లాడుతూ ముద్రగడ పద్మనాభం ప్రజా జీవితంలో తనదైన ముద్ర వేసుకున్నారని పేర్కొన్నారు. సుంకర నాగబాబు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆయన చేసిన కృషిని, వివిధ సందర్భాల్లో చేపట్టిన ఉద్యమాలను గుర్తుచేసుకున్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తూ తన రాజకీయ, సామాజిక జీవితంలో అనేక అంశాలపై గళమెత్తారని అన్నారు.బడుగు, బలహీన వర్గాల సమస్యలతో పాటు సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు.పలువురు వక్తలు మాట్లాడుతూ ప్రజల సమస్యలను ప్రభుత్వం, అధికార యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లడంలో ఆయన తనదైన పాత్ర పోషించారని పేర్కొన్నారు. సమస్య ఏదైనా వెనుకడుగు వేయకుండా తన అభిప్రాయాలను స్పష్టంగా వ్యక్తం చేసే నాయకుడిగా ప్రజల్లో గుర్తింపు పొందారని తెలిపారు.ప్రజా జీవితంలో ఆయన అనుసరించిన విధానం, ప్రజల పట్ల చూపిన నిబద్ధత భావితరాలకు స్ఫూర్తిదాయకమని పలువురు అభిప్రాయపడ్డారు. కోనసీమ ప్రాంతంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఆయనకు ప్రత్యేకమైన గుర్తింపు ఉందని, ఆయనతో తమకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా పలువురు గుర్తుచేసుకున్నారు.ముద్రగడ పద్మనాభం ఆశయాలను కొనసాగించడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని వక్తలు పేర్కొన్నారు. సమాజంలో ఐక్యత, సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆయన సేవలను స్మరించుకుంటూ భవిష్యత్ తరాలకు ఆయన పోరాట స్ఫూర్తిని తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా మురమళ్ల మాణిక్యాంబ సెంటర్‌లో జరిగిన సంస్మరణ కార్యక్రమం భావోద్వేగ వాతావరణంలో సాగింది. కార్యక్రమానికి హాజరైన పలువురు ముద్రగడ పద్మనాభంతో తమకున్న అనుబంధాన్ని, ఆయనతో గడిపిన సందర్భాలను గుర్తుచేసుకున్నారు. ఆయన ప్రజా జీవితంలో చేసిన సేవలను స్మరించుకుంటూ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సుంకర నాగబాబు,దూళిపూడి బాబి,సలాది శేషారావు , కడియం తమ్మయ్య , ఏలూరి ఆదినారాయణ, ఉప్పు వాసు,ధూళిపూడి రాంబాబు,సలాది రాజా, కొలిశెట్టి గంగబాబు,అద్దంకి గౌరీ శంకరం,రాయపురెడ్డి సిద్దు,తోరం లక్ష్మణ్,బోనం సురేష్,దంగేటి కృష్ణా,ధూళిపూడి నాగు, సాధనాల రంగ, గొర్రెల వీరబాబు, కాకిలేటి వెంకటేశ్వరరావు, ధూళిపూడి సూరిబాబు, తోట లక్ష్మణ్, నంద్యాల మధు, సలాది సతీష్,తోట వెంకటేశ్వరరావు, ఐ పోలవరం ఆటో యూనియన్ నాయకులు, బుదవారం సంత మార్కెట్, చేపలు మార్కెట్, మెయిన్ మార్కెట్ వ్యాపారస్థులు అందరూ కూడా స్వచ్ఛందంగా ముద్రగడ పద్మనాభం ప్రగాఢ సానుభూతి తెలియచేశారు.


# టీడీపీ కార్యకర్త కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం

కాకినాడ రూరల్, జూలై 15 జి ఎస్ బి వార్త : ప్రమాదవశాత్తు మరణించిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త గంట వీరబాబు కుటుంబానికి టీడీపీ కార్యకర్తల సంక్షేమ నిధి నుండి మంజూరైన రూ.5 లక్షల ఆర్థిక సహాయ చెక్కును అందజేశారు. బుధవారం రాయుడుపాలెం గ్రామంలో కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి పిల్లి అనంతలక్ష్మిసత్యనారాయణమూర్తి దంపతులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈ చెక్కును అందజేసి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ?రూ టీడీపీ సభ్యత్వ నమోదు సమయంలో చెల్లించే రూ.100 తోనే కార్యకర్తలకు ప్రమాద బీమా, సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందుతున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ప్రత్యేక శ్రద్ధ, కృషి ఫలితంగానే కార్యకర్తల సంక్షేమ నిధి ద్వారా కష్టకాలంలో ఇటువంటి ఆర్థిక సాయం అందుతోందని పేర్కొన్నారు. పార్టీ ఎల్లప్పుడూ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.?ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కాళ్ల శ్రీనివాస్, చిక్కం సూర్యోదయ్, గుబ్బల అప్పారావు, కడిమి సత్యనారాయణ, వాసంశెట్టి ప్రసన్న, ఇతర నేతలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# రమణమూర్తిపై దాడి హేయమైన చర్య

**పౌర సంక్షేమ సంఘం ఆగ్రహం**



కాకినాడ సిటీ జూలై 15 జి ఎస్ బి వార్త : సనాతన అభ్యుదయవాది, సామాజిక చారిత్రక పుస్తకాల రచయిత, 'విజయ విహారం' పత్రిక సంపాదకులు జొన్నలగడ్డ రమణమూర్తిపై జరిగిన భౌతిక దాడిని పౌర సంక్షేమ సంఘం తీవ్రంగా ఖండించింది. ఒక న్యూస్ ఛానల్ లైవ్ డిబేట్‌లో ధర్మవీర్ కశ్యప్ అనే వ్యక్తి ఆవేశంతో రమణమూర్తిపై అనుచితంగా భౌతిక దాడికి తెగబడటం హేయమైన చర్య అని, దీనిని ప్రజలందరూ వ్యతిరేకిస్తున్నారని సంఘం పేర్కొంది. ఈ సందర్భంగా పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ దూసర్లపూడి రమణ రాజు మాట్లాడుతూ సమాజంలో వివాదాలు, విభేదాలు ఉంటే అభిప్రాయాల ద్వారా వ్యక్తం చేయాలి తప్ప, దాడులకు దిగడం ఏ మత ధర్మ సిద్ధాంతం కాదన్నారు. ఏ కులం, ఏ మతానికి చెందిన వారైనా పరస్పర ఘర్షణలు, దాడుల ద్వారా హింసకు తావివ్వడం ప్రజాస్వామిక విధానం అనిపించుకోదని స్పష్టం చేశారు. కొట్లాటలు, కేసులు ఏ మతానికి మేలు చేయవన్నారు. సమాజంలో పరిస్థితులు అదుపు తప్పుతున్న దృష్ట్యా, లైవ్ డిబేట్‌లు నిర్వహించే వార్తా ఛానళ్ల యాజమాన్యాలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చర్చల్లో పాల్గొనే వారికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత సదరు యాజమాన్యాలదేనని రమణ రాజు డిమాండ్ చేశారు

# వారాహి అమ్మవారి గుప్త నవరాత్రులు ప్రారంభం


**కొవ్వూరులో భక్తుల సందడి**



కాకినాడ రూరల్ జూలై 15 జి ఎస్ బి వార్త : కొవ్వూరు గ్రామంలో వెలసిన శ్రీ వారాహి అమ్మవారి గుప్త నవరాత్రోత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈవో) చిట్టవరుఝుల శ్రీనివాస్ సారథ్యంలో అర్చకులు, వేద పండితులు భక్తులకు శాస్త్రోక్తంగా దీక్షాధారణ చేయించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు వైభవంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు కాకినాడ పరిసర ప్రాంతాల నుండి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఆలయానికి వచ్చిన భక్తులకు కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ గావించారు. ఈ సందర్భంగా ఈవో శ్రీనివాస్ మాట్లాడుతూ గుప్త నవరాత్రుల వేడుకలు ఈనెల 15వ తేదీ వరకు కొనసాగుతాయని వెల్లడించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు. భక్తుల రద్దీ దృష్ట్యా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆలయ ప్రాంగణంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ముద్రగడ పద్మనాభం సేవలు చిరస్మరణీయం

**సామాజిక వేత్త దూసర్లపూడి రమణరాజు ఘన నివాళి**



కాకినాడ సిటీ జూలై 15 జి ఎస్ బి వార్త : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, కాకినాడ మాజీ ఎంపీ దివంగత ముద్రగడ పద్మనాభం మృతికి కాకినాడ వివేకానంద పార్కులో బుధవారం ఘన నివాళులు అర్పించారు. సామాజిక వేత్త దూసర్లపూడి రమణరాజు ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి శ్రద్ధాంజలి ఘటించారు.?ఈ సందర్భంగా రమణరాజు మాట్లాడుతూ 1999–2004 కాలంలో కాకినాడ ఎంపీగా ముద్రగడ పద్మనాభం అందించిన సేవలను పౌర సమాజం ఎన్నటికీ మరచిపోలేదన్నారు. నగర స్థాయి ప్రగతి కోసం ఎటువంటి వ్యక్తిగత జోక్యం లేకుండా, నాటి ఎమ్మెల్యే, మున్సిపల్ ఛైర్మన్‌లకు ముద్రగడ సంపూర్ణంగా సహకరించారని కొనియాడారు. తాను స్వతంత్ర కౌన్సిలర్‌గా ఉన్న కాలంలో జిల్లా కేంద్రానికి ముద్రగడ ఎనలేని మేలు చేశారని గుర్తుచేసుకున్నారు. రేచర్లపేట రైల్వే మేజర్ డ్రైనేజీ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వ అనుమతులుతీసుకురావడంతో పాటు, తన ఎంపీ నిధులు కేటాయించి ప్రజల దశాబ్దాల సమస్యను ముద్రగడ పరిష్కరించారు. ప్రపంచ బ్యాంకు సహాయ నిధులు రూ. 18 కోట్లను కేంద్ర ప్రభుత్వం ద్వారా తీసుకువచ్చి, 2005లో కాకినాడ నగరంగా అప్‌గ్రేడ్ కాకముందే.. నాటి ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు, మున్సిపల్ ఛైర్మన్ బీరక చంద్రశేఖర్ సారథ్యంలో పట్టణంలోని అన్ని రహదారులను సీసీ రోడ్లుగా మార్చారు.? నగరంలోని 30కి పైగా నోటిఫైడ్, నాన్–నోటిఫైడ్ మురికివాడల్లో నివసించే దాదాపు 50,000 మంది పేద ప్రజలకు పర్యావరణ, సామాజిక సదుపాయాలు కల్పించారు. వివేకానంద పార్క్ అభివృద్ధిలోనూ ఆయన పాత్ర ఎంతో ఉందన్నారు.?దివంగత ముద్రగడ పద్మనాభంతో పాటు, రెండేళ్ల క్రితం మృతి చెందిన మాజీ మున్సిపల్ ఛైర్మన్ జ్యోతుల సీతారామమూర్తిల గుర్తుగా స్థానిక కార్పొరేషన్ ప్రజాధనంతో నాలుగు రోడ్ల కూడలిలో రింగ్ సర్కిల్ ఏర్పాటు చేయాలని రమణరాజు కోరారు. అక్కడ వారిద్దరి నిలువెత్తు కాంస్య విగ్రహాలను నెలకొల్పడమే వారికి అందించే నిజమైన ఘన నివాళి అని ఆయన పేర్కొన్నారు.

# అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో ఘనంగా అన్నదానం



కాకినాడ సిటీ జూలై 15 జి ఎస్ బి వార్త : అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ శ్రీ పద్మారావు ఎల్ఎంఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం కాకినాడ జిల్లా తూరంగిలోని వృద్ధాశ్రమంలో (ఓల్డ్ ఏజ్ హోమ్) ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఇంటర్నేషనల్ క్లబ్ గవర్నర్ వనం శ్రీనివాసరావు పర్యవేక్షణలో, క్లబ్ సభ్యుల సహకారంతో వృద్ధులకు ఈ భోజన వసతి కల్పించారు. దంగేటి సత్తిబాబు గారి నాన్నగారి తొమ్మిదవ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన అందించిన ఆర్థిక సహకారంతో ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా అలయన్స్ ఇంటర్నేషనల్ క్లబ్ పి.ఆర్.ఓ కొమ్మన తాతారావు మాట్లాడుతూ లోకంలో అన్ని దానాల కన్నా అన్నదానం అత్యంత గొప్పదని, అన్నం పరబ్రహ్మ స్వరూపమని కొనియాడారు. పద్మారావు క్లబ్ ద్వారా వనం శ్రీనివాసరావు సమాజానికి అందిస్తున్న సేవలను ఆయన అభినందించారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి, క్లబ్‌కు మరింత మంచి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దంగేటి సత్తిబాబు కుటుంబ సభ్యులు, అలయన్స్ క్లబ్ ప్రతినిధులు, సభ్యులు మరియు ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ సారధ్యంలో పోలవరం ప్రాజెక్టు సందర్శన



గోకవరం జూలై 15 జీఎస్బి వార్త : మట్టా మంగరాజు బుధవారం బిజెపి సీనియర్ నాయకులు రాష్ట్ర గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ మట్టా మంగరాజు పత్రికా ప్రకటన విడుదల చేశారు ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ జీవనాడి – పోలవరం ప్రాజెక్టు సందర్శన కోసం.. 16వ తేదీ గురువారం ఉదయం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ/ాఎచీ మాధవ్ , రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్య కుమార్ యాదవ్ , కేంద్ర మంత్రి శ్రీ భూపతి రాజు శ్రీనివాస్ వర్మ ఎంపీ శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి, ఎమ్మెల్సీ శ్రీ సోము వీర్రాజు , రాష్ట్రంలోని ఇతర బిజెపి ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాష్ట్ర పదాధికారులు, జిల్లాల అధ్యక్షులు, ఇతర నాయకులు, మొత్తంగా 1000 మందితో కూడిన కమల దళం ర్యాలీగా పోలవరం ప్రాజెక్టు వద్దకు చేరుకుంటారని ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా బిజెపి అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు, అనకాపల్లి జిల్లా బిజెపి ఇన్చార్జి ఎపిఆర్ చౌదరి పోలవరం జిల్లా బిజెపి అధ్యక్షులు వీకా బుల్లి కొండల దొర, పెద్ద ఎత్తున జన సమీకరణ చేపట్టారని బిజెపి నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు సమయం: ఉదయం 9:30 గంటలకు ర్యాలీ ప్రారంభం: రాజమండ్రి జీటీ రోడ్డులోని చెరుకూరి ఫంక్షన్ హాల్ నుంచి.. రూట్: రామాలయం సెంటర్ – వాజ్ పేయి సెంటర్ – గోరక్షణపేట– అబ్దుల్ కలాం సెంటర్ – వివేకానంద సెంటర్ (కంబాల చెరువు) – సీతంపేట జంక్షన్ – పేపర్ మిల్లు – కాతేరు – తిరుమల రోడ్డు – తొర్రేడు – సీతానగరం – పురుషోత్తపట్నం – ప్రాజెక్టు ప్రాంతం.

భారత ప్రధాని నరేంద్ర మోదీ గారి 12 సంవత్సరాల పాలనలో దేశం అభివృద్ధిలో వేగంగా దూసుకువెళుతుంది. వికసిత భారత్ లక్ష్య సాధన కోసం, భారత్ ను విశ్వ గురువు చేయడం కోసం నరేంద్ర మోదీ మరియు ఆయన సైన్యం సంకల్పంతో కృషి చేస్తున్నారు. ఆ మార్గంలోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించే పోలవరం ప్రాజెక్టు నిర్మాణం విజయవంతంగా పూర్తి చేయాలని శ్రీ నరేంద్ర మోదీ గారు పూర్తి సహకారం అందిస్తున్నారు. ప్రాజెక్టు నిర్మాణ స్థితిగతులు, పర్యాటక విభాగం అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు మరియు కేంద్రం నుంచి ఇంకా కావలసిన సహకారం గురించి కేంద్ర ప్రభుత్వానికి, బిజెపి జాతీయ నాయకత్వానికి తెలియజేయడానికి రాష్ట్ర నాయకత్వం ఈ పోలవరం ప్రాజెక్టు సందర్శన యాత్ర కార్యక్రమం చేపట్టిందని మట్టా మంగరాజుతెలిపారు

# ముద్రగడ పద్మనాభం అంత్యక్రియలు ప్రభుత్వ లాంఛనాలను అడ్డుకోవడం దురదృష్టకరం

**మాజీ ఏఎంసీ చైర్మన్ దొరబాబు**

ఐ. పోలవరం జులై 15 ( జియస్ బి వార్త)ముమ్మిడివరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏ ఎమ్ సి మాజీ చైర్మన్ గొలకోటి దొరబాబు మాట్లాడుతూ మాజీ మంత్రి కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం గారి అంత్యక్రియలు ప్రభుత్వ లాంచనాలతో జరపాలని ప్రభుత్వం నిర్ణయిస్తే మాజీ శాసనసభ్యులు జక్కంపూడి రాజా తెలుగుదేశం పార్టీ ఆయన్ని చాలా ఇబ్బంది పెట్టింది అవసరం లేదని అడ్డుకోవడం దురదృష్టకరం రెండుసార్లు శాసనసభ్యులు రెండుసార్లు మంత్రిగా ఒకసారి ఎంపీగా తన రాజకీయ జీవితంలో ముద్రగడను తెలుగుదేశం పార్టీ ఎప్పుడు ఇబ్బంది పెట్టలేదని 1994 ఓటమి చెందిన తర్వాత 1999 తెలుగుదేశం పార్టీ టికెట్ ఇచ్చి గౌరవించిందని ఆయనకు తెలుగుదేశం పార్టీలోనే ఎక్కువ గుర్తింపు వచ్చింది అని ఆయనకు గొడ్డలి పార్టీలోనే ఎక్కువ అవమానం జరిగిందని ఆయన ఆస్పత్రిలో ఉన్నప్పుడు కనీసం పలకరించడానికి వెళ్ళని జగన్మోహన్ రెడ్డి మీరా తెలుగుదేశం పార్టీ కోసం మాట్లాడేది ఎన్ని కుటుంబ తగాదాలు ఉన్నా కన్న కూతురికి చివరి చూపు దక్కకుండా చేసిన మీ కార్యకర్తలు అని ఆయనకు ప్రభుత్వ లాంఛనాలు ఇవ్వాలా వద్దా అని నిర్ణయించేది ప్రభుత్వం మీరు కాదని దొరబాబు విమర్శించారు

# క్రెడయ్ సేవలు అద్భుతం: కూడా చైర్మన్ తలాటం సత్య.



కాకినాడ జూలై 15(జిఎస్ బి వార్త) : పర్యావరణ పరిరక్షణకు క్రెడయ్ వంటి సంస్థలు చేస్తున్న కృషి అభినందనీయమని కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (కూడా) చైర్మన్ తలాటం సత్య అన్నారు. క్రెడయ్ జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు గ్రీన్ డే కార్యక్రమాన్ని క్రెడయ్ కాకినాడ చాప్టర్ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం స్థానిక ఆంధ్ర పాలిటెక్నిక్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు .తొలుత సరస్వతి దేవి విగ్రహానికి పూలమాలవేసి తలాటం సత్య భక్తాంజలి ఘటించారు. అనంతరం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఏపీటి ప్రిన్సిపాల్ విజయ్ కుమార్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం కూడా చైర్మన్ తలాటం సత్య మాట్లాడుతూ బిల్డర్స్ అంటే వ్యవసాయ భూములను రియల్ ఎస్టేట్ గానూ మారుస్తారన్న అపోహ ఉన్నదని అయితే పర్యావరణ పరిరక్షణకు మీరు చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. దేశవ్యాప్తంగా లక్ష మొక్కలను నాటాలన్న లక్ష్యంతో క్రెడయ్ చాప్టర్ లు కృషి చేస్తోందని చెప్పారు .మహారాష్ట్రలో 50,000 ఎకరాలందు తిరిగి అడవిని అభివృద్ధి చేసేందుకు క్రెడయ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుందని చైర్మన్ తలాటం సత్య గుర్తు చేశారు. సామాజిక సేవా కార్యక్రమాలలో ఎల్లప్పుడూ క్రెడయ్ సభ్యులు ఎల్లప్పుడూ ముందు ఉంటారని ఆయన అన్నారు .మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమని కొనియాడారు. క్రెడియ్ కాకినాడ చాప్టర్ చైర్మన్ కమ్ముల విజయకృష్ణ మాట్లాడుతూ గ్రీన్ డే కార్యక్రమంలో భాగంగా ప్లాంటేషన్ డ్రైవ్ ను నిర్వహిస్తున్నామని సుమారు 200 భారీ మొక్కలను ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో కాకినాడ నగర శాసన సభ్యులు వనమాడి కొండబాబు సూచన మేరకు ఆంధ్ర పాలిటెక్నిక్ కళాశాల ను ఎంపిక చేసుకున్నామని చెప్పారు. ఈ కళాశాలలో చదివిన పూర్వ విద్యార్థులు తమ చాప్టర్లో సభ్యులు కావడం గొప్ప విషయం గా ఆయన ప్రస్తావించారు. పచ్చదనంతో కళాశాల ప్రాంతాన్ని రూపొందించాలన్న లక్ష్యంతో ఉన్నామని చెప్పారు. క్రెడయ్ కాకినాడ చాప్టర్ అధ్యక్షులు మేడిద చక్రధర్ రావు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన రైన్ వాటర్ హార్వెస్టింగ్ కార్యక్రమాన్ని ప్రతి బిల్డర్ తప్పనిసరిగా అమలు చేయడమే కాక వ్యక్తిగతంగా గృహాలు నిర్మించుకుంటున్న వారి చేత కూడా ఈ కార్యక్రమాన్ని తప్పకుండా నిర్వహిస్తున్నామని చెప్పారు. అనంతరం కూడా చైర్మన్ తలాటం సత్య మరియు ఏపీటీ ప్రిన్సిపాల్ విజయ్ కుమార్ లను క్రెడయ్ కాకినాడ చాప్టర్ సభ్యులందరూ కలిసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కార్యదర్శి రాంబాబు, కోశాధికారి ఉదయ్ భాను, నేషనల్ లీగల్ కమిటీ సభ్యులు ప్రసన్న, ఉపాధ్యక్షులు సుంకర సురేష్ బాబు, సంయుక్త కార్యదర్శి అడపా వాసు, సభ్యులు ముమ్మిడి సత్యనారాయణ, అడబాల వీరాస్వామి రాజు ,ఐ ఎల్ శ్రీనివాస్, దేవత శేఖర్, టీవీఎస్ ప్రకాష్, చంద్రు శ్రీనివాసరావు, ఆర్ శ్రీనివాసరావు తో పాటు ఏపీ టీ అధ్యాపక బృందం పాల్గొంది.

# విద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధ్యాయులే మార్గదర్శకులు

**విద్యా ప్రమాణాల మెరుగుదలకు నాణ్యమైన బోధనపై దృష్టి సారించాలి**

**: జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి**




కాకినాడ, (జిఎస్ బి వార్త ) : విద్యార్థుల సమగ్రాభివృద్ధి, నాణ్యమైన విద్య అందించడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ శ్రీమతి కీర్తి చేకూరి అన్నారు. స్థానిక ఎస్ కే వి టి డిగ్రీ కళాశాల సమావేశ మందిరంలో బుధవారం సాయంత్రం తూర్పు గోదావరి జిల్లా ప్రధానోపాధ్యాయులు , మండల విద్యాశాఖాధికారులు , ఉప విద్యాశాఖాధికారులు తో విద్యా ప్రమాణాల మెరుగుదలపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, వేలాది మంది విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి విద్యార్థిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు, చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, క్రమశిక్షణ, విలువలు, వ్యక్తిత్వ వికాసం కల్పించడంలో ఉపాధ్యాయులు నిజమైన మార్గదర్శకులుగా నిలవాలని సూచించారు. అనేక మంది తల్లిదండ్రులకు విద్యార్థులను సక్రమంగా మార్గనిర్దేశం చేసే అవకాశం లేకపోవడంతో, ఉపాధ్యాయులే వారికి అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. కేవలం పదో తరగతి ఉత్తీర్ణత శాతమే విద్యా ప్రమాణాలకు కొలమానం కాదని, విద్యార్థులు పాఠ్యాంశాలను ఎంత మేరకు అవగాహన చేసుకున్నారనేదే అసలు ప్రమాణమని కలెక్టర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా ఆరవ తరగతిలో చేరే విద్యార్థుల్లో ప్రాథమిక విద్యా నైపుణ్యాలు బలోపేతం చేయడంపై దృష్టి సారించాలని సూచించారు. 8, 9, 10వ తరగతుల విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల పెంపునకు పాఠశాల స్థాయిలో చేపట్టాల్సిన చర్యలపై అధికారులతో చర్చించి, ప్రధానోపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారు అమలు చేస్తున్న ఉత్తమ విధానాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా పాఠశాల విద్యాశాఖాధికారి కె. వాసుదేవరావు, సమగ్ర శిక్ష ప్రాజెక్టు డైరెక్టర్ ఎస్. సుభాషిణి, జిల్లా వ్యాప్తంగా సుమారు 200 మంది ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖాధి కారులు, ఉప విద్యా శాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కరప వారాహి గుప్త నవరాత్రులుల్లో భక్తిశ్రద్ధలతో లక్ష కుంకుమర్చన .





కరప జూలై 15( జి ఎస్ బి వార్త ) : కరప మండలం కోరిపల్లి గ్రామంలో శ్రీ కాశీ వారహి అమ్మవారి ఆశాడ గుప్త నవరాత్రి మహోత్సవాలు ప్రారంభించడం జరిగిందని శ్రీశ్రీశ్రీ కాశి వారాహి అమ్మవారి ఆలయ ధర్మకర్త చిక్కాల వీర వెంకట సత్యనారాయణ, చిక్కాల సుబ్బారావు తెలిపారు.. శ్రీ కాశీ వారాహి అమ్మవారి ఆషాడ గుప్త నవరాత్రి మహోత్సవంలో భాగంగా బుధవారం అమ్మవారిని శ్రీ బాలా వారాహి అవతారంలో భక్తులకు దర్శనం జరిగిందని శ్రీశ్రీశ్రీ కాశివాయ అమ్మవారి ఆలయ ధర్మకర్త చిక్కాల వీర వెంకట సత్యనారాయణ పేర్కొన్నారు. ఆషాడ గుప్త నవరాత్రుల సందర్భంగా 1200 మంది భక్తులు మాలలు ధరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారికి బంగారు కళ్ళు నామాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. తొమ్మి రోజుల్లో అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనం జరుగుతుందన్నారు. మా తల్లి చిక్కాల అమ్మాజీ ఆదేశాల మేరకు ఆలయ నిర్మాణాన్ని చేపట్టడం జరిగిందన్నారు. మాలలో ధరించిన వారికి ఉదయం అల్పారం, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం అల్పారం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిక్కాల వీర వెంకట సత్యనారాయణ, యర్రం శెట్టి శివాజీ , పెద్దిరెడ్డి వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

వార్త

16-07-2026

# ఏ.పి.ఎస్.ఆర్.టి.సి. అమలాపురం డిపోలో ఉచిత హోమియో వైద్య శిబిరం



అమలాపురం, జూలై 15:(జిఎస్ బి వార్త) : సమగ్ర హోమియో క్లినిక్ ఆధ్వర్యంలో ఏ.పి.ఎస్.ఆర్.టి.సి. అమలాపురం డిపో ఉద్యోగుల కోసం ఉచిత హోమియో వైద్య శిబిరం బుధవారం (జూలై 15) ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు ఏ.పి.ఎస్.ఆర్.టి.సి. అమలాపురం డిపో ప్రాంగణంలో నిర్వహించబడింది. ఈ వైద్య శిబిరాన్ని ఏ.పి.ఎస్.ఆర్.టి.సి. డిపో మేనేజర్ డి.ఎల్. ఎన్.శర్మ గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు ఉద్యోగులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఇటువంటి వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో గ్యారేజ్ ఇంచార్జి దేవి గారు, ట్రాఫిక్ ఇంచార్జి ప్రతిభ గారు , ఓ.పి.ఆర్.ఎస్. ఇంచార్జి వరహాల బాబు గారు పాల్గొన్నారు. శిబిరంలో అమలాపురం పట్టణానికి చెందిన ప్రముఖ హోమియో వైద్యులు డా.విస్సా ఎస్. దయానిధి, ఎం.డి. (హోమియో) ఉద్యోగులను పరీక్షించి, వారి ఆరోగ్య సమస్యలకు తగిన వైద్య సలహాలు అందించి, అవసరమైన హోమియో మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ శిబిరంలో ఏ.పి.ఎస్.ఆర్.టి.సి. ఉద్యోగులు పాల్గొని వైద్య సేవలను వినియోగించుకున్నారు. ఇటువంటి ఆరోగ్య కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగించనున్నట్లు సమగ్ర హోమియో క్లినిక్ వైద్యులు డా. విస్సా .ఎస్. దయానిధి తెలిపారు. ఈ సందర్భంగా డా. విస్సా .ఎస్. దయానిధి మాట్లాడుతూ, ఉద్యోగుల్లో పెరుగుతున్న జీవనశైలి సంబంధిత వ్యాధులు, కీళ్ల నొప్పులు, అలర్జీలు, జీర్ణకోశ సమస్యలు, మధుమేహం, రక్తపోటు వంటి దీర్ఘకాలిక వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన చికిత్స తీసుకోవడం ద్వారా మెరుగైన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. హోమియోపతి వైద్యం సురక్షితమైనది, దుష్ప్రభావాలు తక్కువగా ఉండటంతో పాటు అనేక వ్యాధుల నిర్వహణలో మంచి ఫలితాలను అందిస్తుందని వివరించారు. ఆరోగ్యకరమైన జీవనశైలి, సమతుల్య ఆహారం, క్రమం తప్పని వ్యాయామంతో పాటు సమయానుకూల వైద్య పరీక్షలు ప్రతి ఒక్కరికీ అవసరమని సూచించారు.

# ఏపీఆర్ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలు,మాదకద్రవ్యాలు,రోడ్డు భద్రతపై అవగాహన



అడ్డతీగల,(జి ఎస్ బి వార్త)జూలై15: స్థానిక ఏపీఆర్ కళాశాలను సందర్శించిన సి ఐ గజేంద్ర కుమార్, ఎస్ఐ వినోద్ లు విద్యార్థులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి సైబర్ నేరాలు,మాదకద్రవ్యాల నిరోధక చట్టం,రోడ్డు భద్రతపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ గజేంద్ర కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలంటే చట్టాలపై అవగాహనతో పాటు సామాజిక బాధ్యత కూడా ఉండాలని అన్నారు. నేటి డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు రోజురోజుకూ పెరుగుతున్నాయని, అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్,లింకులు,ఓటీపీలు,బ్యాంకు వివరాలు ఎవరికీ వెల్లడించరాదని సూచించారు. సోషల్ మీడియా వేదికల్లో తప్పుడు ప్రచారం,ఆన్‌లైన్ మోసాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని,ఎలాంటి అనుమానాస్పద ఘటనలు ఎదురైనా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. అలాగే మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని, మాదకద్రవ్యాల వినియోగం, రవాణా,విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటారని వివరించారు.చెడు అలవాట్లకు దూరంగా ఉండి విద్యాభ్యాసంపై దృష్టి సారించాలని విద్యార్థులకు సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరి బాధ్యత ఎంతో ముఖ్యమని పేర్కొంటూ,ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, అతివేగం,నిర్లక్ష్య డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలని సూచించారు.ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. విద్యార్థులు మంచి పౌరులుగా ఎదిగి సమాజానికి ఆదర్శంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

సామర్లకోట, జూలై 15, జి ఎస్ బి వార్త : కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లడం ద్వారా కూటమి ప్రభుత్వం పై ప్రజలకు విశ్వాసాన్ని పెంపొందించాలని తెదేపా నాయకులు తీర్మానించారు. పెద్దాపురం నియోజకవర్గ పరిధిలోని పెద్దాపురం మండల స్థాయి స్వర్ణ గ్రామాల నాయకులతో ప్రత్యేక సమావేశం సామర్లకోట మండలం అచ్చంపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల తెదేపా అధ్యక్షులు ముసిరెడ్డి శ్రీరాములు అధ్యక్షత వహించారు. గౌరవాధ్యక్షులు తోటకూర శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఉమ్మడి సూరిబాబు, గొల్లపల్లి సర్వేశ్వరరావు, అధికార ప్రతినిధి వెన్న పద్మనాభం, పెంకె వెంకటేష్, చీకట్ల వెంకటేష్, ఉండూరు గ్రామ సొసైటీ అధ్యక్షులు బచ్చల వెంకటరమణమూర్తి, డిసి కొప్పిరెడ్డి రాజా, వికేరాపురం సొసైటీ అధ్యక్షులు కుర్ర రాజు, వెన్న నూకరాజు, పోతుల శ్రీనివాస సత్యనారాయణ, సిద్దు బూరి, నరాల రమణలు పాల్గొని గ్రామాల్లోని సమస్యలపై చర్చించి తీర్మానాలు చేశారు. అలాగే "సర్" ఓటర్ జాబితా పై కూడా ఈ సందర్భంగా చర్చించారు. ప్రతి కార్యకర్త కూడా లోకల్ ఎలక్షన్ దృష్టిలోపెట్టుకుని అందుబాటులో ఉండాలని నాయకులు పిలుపునిచ్చారు. ప్రభుత్వ పదకాలు, అభివృద్ధి పనులు కూడా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.



# స్వర్గీయ ముద్రగడ పద్మనాభం మరణం రాష్ట్రానికి తీరని లోటు

## భౌతికకాయానికి నివాళులర్పించిన మంత్రులు వాసంశెట్టి సుభాష్, కందుల దుర్గేష్





కిర్లంపూడి:(జిఎస్ బి వార్త) కాపు ఉద్యమ నేత, మాజీ మంత్రి, సీనియర్ రాజకీయ నాయకుడు శ్రీ ముద్రగడ పద్మనాభం గారి మరణం రాష్ట్ర రాజకీయాలకు, సామాజిక ఉద్యమాలకు తీరని లోటని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. కాకినాడ జిల్లా కిర్లంపూడిలో శ్రీ ముద్రగడ పద్మనాభం గారి భౌతికకాయానికి నివాళులర్పించిన అనంతరం మంత్రులు తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడిన నాయకుడిగా, విలువలతో కూడిన రాజకీయాలకు ప్రతీకగా నిలిచిన వ్యక్తిగా ముద్రగడ పద్మనాభం గారు చిరస్మరణీయులుగా నిలిచిపోతారని అన్నారు. 1978లో తొలిసారిగా శాసనసభ్యుడిగా ఎన్నికైన ఆయన నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా, కాకినాడ లోక్‌సభ సభ్యుడిగా ప్రజలకు సేవలందించారని గుర్తు చేశారు. ప్రజల హక్కుల సాధన కోసం, ముఖ్యంగా కాపు సమాజ అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి విశేషమని కొనియాడారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం, నిబద్ధత, ప్రజా సేవ పట్ల అంకితభావం కలిగిన ముద్రగడ పద్మనాభం గారి మరణం బాధాకరమైన సంఘటన అని మంత్రి సుభాష్ అన్నారు. ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నాయకుడిగా ఆయన ఎల్లప్పుడూ ప్రజల హృదయాల్లో నిలిచి ఉంటారని పేర్కొన్నారు. మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ముద్రగడ పద్మనాభం గారు రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన నాయకుడని, ఆయన సేవలు భావితరాలకు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. సమాజ శ్రేయస్సు కోసం ఆయన చేసిన కృషిని ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని తెలిపారు. స్వర్గీయ ముద్రగడ పద్మనాభం గారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ, ఆయన సతీమణి, కుమారులు, కుమార్తె, కుటుంబ సభ్యులు, అభిమానులు, మద్దతుదారులకు మంత్రులు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్, కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, డీసీసీబీ చైర్మన్ తుమ్మల బాబు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా టీడీపీ అధ్యక్షులు గుత్తుల సాయి, ప్రధాన కార్యదర్శి గంధం పల్లంరాజు, కాపు సంఘాల నేతలు, ప్రజలు, ముద్రగడ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని నివాళులర్పించారు.

# తాళ్లరేవు యానం ఆంధ్ర సరిహద్దు వివాదం

**హెడ్ వర్క్ ఏటుగట్టు స్థలం ఆక్రమణ**
**ఆంధ్ర భూముల్లో యానం అధికారులు అక్రమ నిర్మాణాలు**
**సెంట్రల్ కమిటీ సర్వే నిర్వహించాలి**
**పట్టించుకోని ఆంధ్ర అధికారులు ప్రజాప్రతినిధులు**





తాళ్లరేవు, జూలై 15 (జి ఎస్ బి వార్త): యానం ఆంధ్ర సరిహద్దు వివాదం కాకినాడ జిల్లా తాళారేవు మండలం పోలేకుర్రు పంచాయతీ తూర్పుపేట వద్ద రోజురోజుకు తీవ్రతం అవుతూ ఉధృత్యత పరిస్థితులు నెలకొంటున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆంధ్ర యానం పోలీసులు భారీ బందోబస్తుల మధ్య ఆ స్థలంలో ఎర్ర కంకరతో అధికారులు పూడ్చివేస్తూ ప్రజలను పోలీసుల సహకారంతో భయభ్రాంతులకు గురి చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. యానం అధికారులు ఎస్టిపి ప్లాంట్ డంపింగ్ యార్డ నిర్మాణం కొరకు ధవలేశ్వరం హెడ్ వర్క్ ఎటుకట్టు ఆత్రేయ గోదావరి మధ్యలో ఉన్న ఖాళీ స్థలమును ఆక్రమణ చేసి ఆ స్థలమును ఎర్ర కంకర్తో పూడ్చి వేస్తున్నారు. దీనిని ఆంధ్ర ప్రాంతాలకు చెందిన నేతలు చుట్టుపక్కల గ్రామస్తులు వ్యతిరేకిస్తూ ధర్నాలు రాస్తారోకోలు చేశారు. దీనికి స్పందిస్తూ కాకినాడ ఆర్డిఓ మల్లిబాబు సంఘటన సంఘటిత స్థలమునకు చేరుకొని ఎస్టిపి ప్లాంట్ నిర్మాణం చేస్తున్న స్థలంపై సరిహద్దు వివాదం హైకోర్టులో ఉందని ఆ స్థలములోకి యానం ఆంధ్ర వాసులు ఎవరు వెళ్ళరాదని ఎటువంటి నిర్మాణాలు చేపట్టరాదని ప్రజల సమక్షంలో బహిరంగంగా చెప్పారు. అయినప్పటికీ ఆ స్థలంలో యానం అధికారులు ప్రతిరోజు ఏదో ఒక నిర్మాణ పనులను చేపడుతూనే ఉన్నారు. దీంతో ఆంధ్ర ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులపై స్థానికులు పలు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. ఆంధ్ర ప్రజలకు ఆంధ్ర ప్రభుత్వ ఆస్తులకు రక్షణ కల్పించాల్సిన ఆంధ్ర పోలీసులు ప్రభుత్వాధికారులు ప్రజాప్రతినిధులు ఈ ప్రాంతంలో కొన్ని రోజులుగా వివాదాస్పదాలు జరుగుతున్న పట్టించుకోకపోవడంతో ప్రజలు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలను అడ్డుకున్న ఆంధ్ర అఖిలపక్షం నేతలను 144 సెక్షన్ పేరుతో ఆంధ్ర పోలీసులు యానం ప్రాంతానికి మద్దతుగా ఉంటూ ఆంధ్ర ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ అఖిలపక్ష నేతలు అక్రమంగా అరెస్టు చేయడం అన్యాయమని పలు ప్రజా సంఘాలు ఖండిస్తున్నాయి. గతంలో యానం కనకాల పేటలో ఉన్న డంపింగ్ యార్డ్ ని ఆ ప్రాంత ప్రజలు వ్యతిరేకిస్తే గోపాల్ నగర్ కు మార్చారు. మంత్రి మల్లాడి కృష్ణారావు గోపాల్ నగర్ వాసులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం డంపింగ్ యార్డ్ నక్కడి నుంచి ఆంధ్ర ప్రాంతం తూర్పు పేటకు తరలించే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. తాళ్లరేవు మండలం ఆత్రేయ గోదావరి సర్వేనెంబర్ 78లో 180 ఎకరాల 82 సెంట్లు భూమి తాళ్లరేవు గొల్లల రేవు వంతెన నుంచి జార్జి పేట పోలేకుర్రు సరిహద్దు వరకు ఉన్నది. తాళ్లరేవు నుండి నేల పెల్లి వరకు ఆత్రేయ గోదావరి ఏటిగట్టు రెండు వైపులా ఆంధ్ర ప్రాంతానికి చెందినదని ధవలేశ్వరం హెడ్ వర్క్ అధికారులు పర్యవేక్షణ నిర్వహణలో ఉన్నట్లు తెలుస్తోంది. ఏటుగటుకు రోడ్లు వేయడం గండ్లు పోల్చడం హెడ్ వర్క్స్ అధికారులు నిర్వహణలోనే జరుగుతున్నట్లు సమాచారం. నీల పల్లి నుంచి జార్జిపేట వరకు ఆత్రేయ గోదావరి ఆనుకుని ఎంత ఆక్రమణ జరిగిందనే విషయమును నేటికీ సర్వే అధికారులు సర్వే చేయకపోవడం గమనార్హం. 2005లో జిల్లా సర్వే అసిస్టెంట్ డైరెక్టర్ పి సీమయ్య కాకినాడ ఆర్డిఓ యానం డిప్యూటీ కలెక్టర్ల సమక్షంలో సరిహద్దు వివాదంపై జాయింట్ సర్వే చేసి సర్వే నెంబర్లు 79,80,81 లో 20 ఎకరాలు యానంకు చెందిన భూమిగా నిర్ధారించారు. దీంతో ఆ ప్రాంత బాధిత రైతులు కనకాల సత్యనారాయణ దూళిపూడి లక్ష్మీనరసమ్మలు రి. నెశీ. 376/ 2005 లో యానం ఆంధ్ర సరిహద్దు జాయింట్ వివాదంపై హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు ఈ సర్వేను తప్పుపడుతూ సర్వే చేసే అధికారం జిల్లా అధికార్లుకు లేదని యానం ఆంధ్ర రెండు రాష్ట్రాలకు చెందిన టీమ్లతో సెంట్రల్ సర్వే చేయాల్సి ఉందని హైకోర్టు చెబుతూ హైకోర్టు ఆదేశాల ప్రకారం సర్వే చేసిన ఏడి ని సస్పెండ్ చేసినట్లు తెలుస్తోంది. నేటికీ హైకోర్టులో ఈ సరిహద్దు వివాదం కొనసాగుతున్నట్లు సమాచారం. ఉదాహరణకు 2016-2017 లో గౌతమి గోదావరి నది మధ్యలో యానం ప్రభుత్వం కోట్లాది రూపాయలతో టూరిజం నిర్మాణాలను చేపట్టింది. రి. నెం. 332 బై 2018లో స్థానికులు కొందరు డబ్ల్యూ పి పబ్లిక్ ఇంట్రెస్ట్ లిటిగేషన్ పిటిషన్ హైకోర్టులో వేశారు. గోదావరి యానంకు సంబంధించినది కాదని ఐపోలవరం మండలం ఎదురులంక సర్వే నెంబర్ 182లో గోదావరి ఉందని ఏటుగట్టు ఇరువైపులా యానంకు సంబంధం లేదని గోదావరిలో టూరిజం కట్టడానికి లేదని గోదావరిని పాడు చేసినందుకు గాను యానం ప్రభుత్వం ఐదు కోట్ల 50 లక్షల రూపాయలను ఆంధ్ర ప్రభుత్వానికి చెల్లించాలని 2019లో హైకోర్టు జడ్జిమెంట్ తీర్పు ఇచ్చినట్లు తెలుస్తోంది. 1921 రీ సర్వే ప్రకారం యానం 30 వేల చదరపు కిలోమీటర్లు ఉండాల్సింది మరో ఏడు వేల చదరపు మీటర్లు అదనంగా చూపించే ప్రాంతమంతా ఆంధ్రకు చెందిన భూమిగా తెలుస్తోంది. యానాం సరిహద్దు గ్రామాలకు సంబంధించి ఆంధ్ర ప్రభుత్వ అధికారులు బాధ్యతగా వ్యవహరించకపోవడం వలన శుంకరపాలెం,లచ్చపాలెం పోలేకుర్రు,పి మల్లవరం నీల పల్లి గ్రామాలకు చెందిన భూములు యానం ఆక్రమణలకు గురైనట్లు తెలుస్తోంది. ఇటీవల కాకినాడ జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం గోదావరి రివర్ కన్జర్వేటర్ గోదావరి హెడ్ వర్క్ డివిజన్ ధవలేశ్వరం హెడ్ వర్క్ అధికారులు జాయింట్ పర్యవేక్షణ చేసి పోలేకుర్రు ఆత్రేయగోదావరి అనుకున్న ఖాళీ స్థలం నుంచి కడవరకు ఆంధ్రకు చెందిన భూమి అని యానంకు ఎటువంటి సంబంధం లేదని జిల్లా కలెక్టర్కు హెడ్ వర్క్ అధికారులు నివేదికను అందించినట్లు విశ్వసనీయ సమాచారం. తాళ్లరేవు మండలంలోని నీటి ఎద్దడి సమయంలో ఆత్రేయ గోదావరిలో నీటిని పంపిణీ చేసి పంట పొలాలకు సాగునీరు ప్రజలకు తాగునీరు పంట కాలవలు ద్వారా సరఫరా చేస్తుంటారు. భారీ వరదలతో ముంపు ప్రాంతాలను కాపాడేందుకు జూలై నెల నుంచి నవంబర్ వరకు నేలపల్లి వద్దనున్న టైడి లాక్ ను హెడ్ వర్క్ అధికారులు మూసివేస్తారు. అటువంటి సమయాల్లో ఎస్ టి పి ప్లాంట్ ద్వారా వచ్చే మురుగుతో కశీపుతో ఆత్రేయ గోదావరి పాడై చేపలు చనిపోయి మత్స్యకారులకు జీవనోపాధి పోతుంది పంటలకు నష్టపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు పడతారు. ప్రజలు అనారోగ్యాల బారిన పడి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. తాళ్లరేవు మండలంలోని అన్ని ప్రజాసంఘాల ఐక్యతతో డంపింగ్ యార్డ్ను నిలుపుదల చేసేందుకు ఉద్యమాలు చేస్తున్నారు. కాకినాడ జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఆంధ్ర ప్రాంతం భూములను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు. ఆంధ్ర ప్రాంతంలో నిర్మిస్తున్న యానం ఎస్ టి పి ప్లాంట్ కాంట్రాక్టర్ కాకినాడ ఆర్డీవో మల్లీ బాబు బంధువులు కావడంతో ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తర లేఖలు ఉత్తర్వులు లేకుండా ఉన్నత అధికారుల నోటి మాటలతో ప్లాంట్ నిర్మాణ పనులను చేపడుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. దీనిపై తాళ్లరేవు తహసిల్దార్ వీరభద్రరావును జి ఎస్ బి వార్త ప్రతినిధి వివరణ కోరగా ఎస్టిబి ప్లాంట్ నిర్మాణం ప్రాంతంలో 144 సెక్షన్ పరిధి ఎంతవరకు అన్నదే నేను చెప్పలేనని పోలీసువారు అవసరం లేదని చెబితే పోలీసు వారు చెప్తే 144 సెక్షన్ తీసేస్తామని తహసిల్దార్ తెలిపారు.

# పాఠశాలల్లో డిఇఓ తనిఖీలు...

సామర్లకోట, జూలై 15, జి ఎస్ బి వార్త : కాకినాడ జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ సామర్లకోట మండలంలోని పలు పాఠశాలలను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా సామర్లకోట అర్బన్ లోని యార్లగడ్డ అక్కిరాజు మున్సిపల్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థుల రీడింగ్ అండ్ రైటింగ్ ఎబిలిటీని పరిశీలించారు. అలాగే ఇంగ్లీషు లోని పదములకు అర్థాలు తెలుసుకోవాలని విద్యార్థులకు తెలిపారు. అదేవిధంగా పదవ తరగతి విద్యార్థులకు రానున్న పబ్లిక్ పరీక్షల నిమిత్తం మోటివేషన్ చేపట్టి మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాల సిబ్బందితో డిఇఓ సమావేశమై విద్యార్థుల ప్రగతిని గురించి పాఠశాల ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. మిషన్ ఎస్సెస్సి 2026 ప్రకారం పదవ తరగతి విద్యార్థులకు సాయంత్రం తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ తనిఖీల్లో డీఈవో వెంట ఎంఈఓ పి పుల్లయ్య, పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు శేష సాయి, సూర్యనారాయణ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



Printed&published by on behalf (owner) Editor : GUNIPE SOBHAN BABU , Divya Publications, 4-160, DIWAN THOTA, PENUGUDURU, KAKINADA, ANDHRA PRADESH - 533016. printed at Rainbow printers ,6-84, SAIBABAPUNTHA ROAD, HUKUMPETA, RAJAHMUNDRY RURAL, EAST GODAVARI, ANDHRA PRADESH - 533107.RNI APBIL/26/A4072.email sobhangunipe@gmail.com.cell 9848899351.



# సినీ కబుర్లు

## బిజినెస్ లెక్కలు.. జక్కన్న ఫోకస్ అక్కడే ఎందుకు?




పాన్ ఇండియా సినిమా అంటే ఇప్పుడు మొదట గుర్తొచ్చే పేరు రాజమౌళిదే. బాహుబలి, ఆర్ఆర్ఆర్ చిత్రాలతో ఆయన మార్కెట్ పాన్ ఇండియా రేంజ్ కు పెరిగింది. హిందీ బెల్ట్ నుంచి ఓవర్సీస్ మార్కెట్ల వరకు ఆయన సినిమాలకు భారీ డిమాండ్ ఏర్పడింది. అయితే జక్కన్నకు ఇంత పెద్ద మార్కెట్ ఉన్నప్పటికీ, రాజమౌళి సినిమాల బిజినెస్ లో తెలుగు రాష్ట్రాలు, కర్ణాటకకు ఇప్పటికీ ప్రత్యేక ప్రాధాన్యత కనిపిస్తోందనే చర్చ ఇండస్ట్రీలో వినిపిస్తోంది. దీనికి ప్రధాన కారణం ఆ మూడు ప్రాంతాలే రాజమౌళి సినిమాల అసలు బలమైన మార్కెట్లు కావడమే. తెలుగు ప్రేక్షకులతో పాటు కర్ణాటకలో కూడా ఆయన సినిమాలకు ప్రత్యేకమైన ఆదరణ ఉంది. బాహుబలి సిరీస్ కు కర్ణాటకలో వచ్చిన వసూళ్లు, ఆర్ఆర్ఆర్ కు దక్కిన రెస్పాన్స్ దీనికి పెర్ఫెక్ట్ ఎగ్జాంపుల్ గా చెబుతుంటారు. అందుకే ఆ ప్రాంతాల్లో విడుదల, థియేటర్ల అడ్జెస్ట్మెంట్, అడ్వాన్స్ బుకింగ్స్, డిస్ట్రిబ్యూషన్ వ్యవహారాలను అత్యంత కీలకంగా భావిస్తారనే అభిప్రాయం ఉంది. హిందీ మార్కెట్ పెద్దదే అయినా, అక్కడి వసూళ్లు ఎక్కువగా కంటెంట్, ప్రచారం, విడుదల సమయంపై ఆధారపడతాయి. కానీ తెలుగు రాష్ట్రాలు, కర్ణాటకలో మాత్రం స్టార్ పవర్ తో పాటు దర్శకుడిగా రాజమౌళి బ్రాండ్ కే స్పెషల్ మార్కెట్ ఉంది. సినిమా ఎలా ఉన్నా మొదటి రోజు భారీ ఓపెనింగ్స్ వచ్చే స్థాయి ఫ్యాన్ బేస్ ఆ ఏరియాల్లో ఉంది. ఇంకో ఆసక్తికర అంశం ఏమిటంటే, రాజమౌళి సినిమాల రికార్డు స్థాయి కలెక్షన్లకు ఫౌండేషన్ ఎక్కువగా ఆ మూడు మార్కెట్ల నుంచే పడుతుంది. తొలి వారం వసూళ్లు, థియేటర్ల ఆక్యుపెన్సీ, ఎక్స్ ట్రా షోలు వంటి అంశాల్లో తెలుగు రాష్ట్రాలు, కర్ణాటక కీలక పాత్ర పోషిస్తాయి. తర్వాత ఆ ప్రభావం నేషనల్ వైడ్ గా కనిపిస్తుంది. అందుకే ఆ ప్రాంతాల బిజినెస్ విషయంలో రాజమౌళి టీమ్ ఎప్పుడూ ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటుందని టాక్ వినిపిస్తోంది.. కేవలం ఎక్కువ మొత్తం ఆఫర్ చేసిన వారికంటే, స్థానిక మార్కెట్ పై అవగాహన ఉన్నవారు, థియేటర్ నెట్ వర్క్ గట్టిగా ఉన్నవారు, గతంలో పెద్ద సినిమాలను విజయవంతంగా నిర్వహించినవారికే ఇంపార్టెన్స్ దక్కుతుందనే అభిప్రాయం ఉంది. పాన్ ఇండియా ఇమేజ్ పెరిగినా, రాజమౌళి సినిమాల హార్ట్ ల్యాండ్ మాత్రం ఇప్పటికీ తెలుగు రాష్ట్రాలు, కర్ణాటకే అని చెప్పవచ్చు. అందుకే ఆ మూడు మార్కెట్లపై ఆయన ప్రత్యేక ఫోకస్ పెట్టడం వెనుక కేవలం బిజినెస్ లెక్కలు మాత్రమే కాదు, తన స్ట్రాంగ్ ఫ్యాన్ బేస్ ను మరింత బలోపేతం చేయాలనే వ్యూహం కూడా ఉండొచ్చని సినీ ఎక్స్పర్ట్స్ భావిస్తున్నారు. పాన్ ఇండియా రేంజ్ లో మార్కెట్ ఉన్నా, ప్రతి పెద్ద బ్రాండ్ కు ఒక స్ట్రాంగ్ బేస్ ఉంటుంది. రాజమౌళి విషయంలో ఆ బేస్ తెలుగు రాష్ట్రాలు, కర్ణాటక. అందుకే ఆ మూడు మార్కెట్లకు ఆయన సినిమాల బిజినెస్‌లో ఎప్పుడూ ప్రత్యేక స్థానం ఉంటోందనే చర్చ ఇప్పుడు మరింత బలపడుతోంది.

## ఆ ముగ్గురు హీరోల గురించి పూజా కామెంట్స్




హీరోయిన్ పూజా హెగ్డే గత ఏడాది దేవ, రెట్రో సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెల్సిందే. అంతే కాకుండా కూలీ సినిమాలో ప్రత్యేక పాటలో కనిపించడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించింది. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఫిజిక్ ఈ అమ్మడి సొంతం కావడంతో ఇండస్ట్రీలో దశాబ్ద కాలం దాటినా స్టార్ హీరోయిన్‌గా కొనసాగుతున్న విషయం తెల్సిందే. హీరోయిన్‌గా పూజా హెగ్డే ఆ మధ్య కాస్త స్లో అయినట్లు అనిపించినా, మళ్లీ పుంజుకుంది. సౌత్ సినిమాలు మాత్రమే కాకుండా బాలీవుడ్ సినిమాల్లోనూ ఈ అమ్మడు వరుసగా నటిస్తున్న నేపథ్యంలో సోషల్ మీడియాలో ఎప్పటికప్పుడు వైరల్ అవుతూ ఉంది. తాజాగా మరోసారి ఈ అమ్మడు సోషల్ మీడియాలో చర్చనీయాంశం అయింది. ఈసారి పూజా హెగ్డే ఒక ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యల కారణంగా వైరల్ అవుతోంది. తాను వర్క్ చేసిన హీరోల గురించి పూజా హెగ్డే చేసిన వ్యాఖ్యలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. పూజా హెగ్డే హీరోయిన్‌గా... సల్మాన్ ఖాన్‌తో పూజా హెగ్డే 'కిసి కా భాయ్ కిసి కా జాన్' సినిమాలో నటించిన విషయం తెల్సిందే. ఆ సినిమా ఫలితంతో సంబంధం లేకుండా బాలీవుడ్‌లో ఈ అమ్మడికి మంచి గుర్తింపు లభించింది. ఆ సినిమా షూటింగ్ సమయంలో సల్మాన్ ఖాన్ ను దగ్గర నుంచి చూసే అవకాశం దక్కిందని, ఆయనతో వర్క్ చేయడం కచ్చితంగా మంచి ఎక్స్‌పీరియన్స్‌ను ఇచ్చిందని చెప్పుకొచ్చింది. సల్మాన్ ఖాన్ జెన్యూన్ పర్సన్ అంటూ పూజా హెగ్డే చెప్పుకొచ్చింది. చాలా నిజాయితీగా మాట్లాడుతారని, మనసులో ఏది ఉన్నా బయటకు చెప్పేస్తారంది. ఆయనలో ఎలాంటి నటన ఉండదు, చాలా రియలిస్టిక్‌గా కనిపిస్తారు. పైకి ఎలా కనిపిస్తారో అలాగే మాట్లాడుతారు. ప్రస్తుత పరిస్థితుల్లో అంత రియలిస్టిక్‌గా ఉండటం సాధ్యం కాదని, కానీ సల్మాన్ ఈ రోజుల్లోనూ అలాగే ఉంటున్నారు, ఆయన గొప్ప వ్యక్తి అన్నట్లుగా పూజా హెగ్డే చెప్పుకొచ్చింది. ప్రభాస్ రాధేశ్యామ్‌లో హీరోయిన్‌గా... ప్రభాస్‌తో పూజా హెగ్డే రాధేశ్యామ్ సినిమాలో నటించిన విషయం తెల్సిందే. ఆ సినిమాలో ఎంపిక అయిన వెంటనే పూజా హెగ్డే సర్‌ప్రైజ్ అయిందట. ప్రభాస్‌తో సినిమా అనగానే చాలా మంది లాగే తాను కూడా ఫుడ్ గురించే ఆలోచించాను అంది. అంతా అన్నట్లుగానే, నేను అనుకున్నట్లుగానే సెట్స్ లో రెగ్యులర్‌గా రకరకాల ఫుడ్ ఉండేది. అత్యంత రుచికరమైన భోజనం ఆ సమయంలో చేశాను అని, ప్రభాస్ తనకు ఎప్పుడూ చూడని ఫుడ్ ను రుచి చూపించాడని సరదాగా పూజా హెగ్డే చెప్పుకొచ్చింది. ఇక హృతిక్ రోషన్ గురించి పూజా హెగ్డే మాట్లాడుతూ డాన్స్ చేస్తున్న సమయంలో మ్యూజిక్ ను ఎంజాయ్ చేయడం నేర్పించాడని చెప్పుకొచ్చింది. అంతే కాకుండా డాన్స్ ను చేస్తున్నప్పుడు కష్టపడకుండా, మ్యూజిక్ ను ఎంజాయ్ చేయడం ద్వారా తప్పకుండా డాన్స్ మరింత ఆకర్షణీయంగా వస్తుందని ఆ సమయంలో హృతిక్ తనతో చెప్పాడని పూజా హెగ్డే పేర్కొంది. పూజా హెగ్డే ఈ ముగ్గురు హీరోలతో వర్క్ ఎక్స్‌పీరియన్స్‌ను లైఫ్ టైమ్ ఎక్స్‌పీరియన్స్ అన్నట్లుగా చెప్పుకొచ్చింది. ఈ అమ్మడు ఇంకా చాలా మంది స్టార్ హీరోలతో, సూపర్ స్టార్ హీరోలతో వర్క్ చేసింది. ప్రతి ఒక్క హీరో నుంచి కచ్చితంగా కొత్త విషయాలు నేర్చుకున్నాను అన్నట్లుగానూ పూజా హెగ్డే పేర్కొంది. మొత్తానికి సోషల్ మీడియాలో పూజా హెగ్డే ఆ ముగ్గురు హీరోల గురించి మాట్లాడిన మాటలు వైరల్ అవుతున్నాయి. ప్రస్తుతం ఈ అమ్మడు చేస్తున్న సినిమాల విషయానికి వస్తే కాంచన 4 సినిమాలో నటిస్తున్న విషయం తెల్సిందే. ఇక ఈమె తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌తో కలిసి నటించిన జననాయగన్ సినిమా విడుదలకు సిద్ధం అవుతుంది. ఈ నెలలోనే జన నాయగన్ విడుదల కాబోతున్న విషయం తెల్సిందే. ఈ రెండు సినిమాలు కాకుండా మరికొన్ని సినిమాలు షూటింగ్ దశలో ఉన్నాయి, ఇంకా కొన్ని సినిమాలు చర్చల దశలో ఉన్నాయని తెలుస్తోంది.

## అనీల్ రావిపూడితో జగపతిబాబు క్రేజీ ఎంటర్‌టైనర్!




తెలుగు చలనచిత్ర పరిశ్రమలో తనకంటూ ఒక ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకున్న నటుడు జగపతి బాబు. అప్పట్లో క్లాసిక్ ఫ్యామిలీ హీరోగా అలరించిన ఆయన శోభన్ బాబులా ఇద్దరేసి హీరోయిన్ల సరసన నటించారు. అయితే అనూహ్యంగా సెకండ్ ఇన్నింగ్స్‌లో అత్యంత క్రూరమైన, శక్తివంతమైన విలన్ పాత్రల్లోకి ఒదిగిపోయి అందరినీ మెప్పించారు. ఇటీవల ఓ సినిమా ప్రచార వేడుకలో ఈ విలక్షణ నటుడు తన సుదీర్ఘ సినీ ప్రయాణం, తనకు ఇష్టమైన దర్శకులు.. మునుముందు రోజుల్లో తాను చేయాలనుకుంటున్న సరికొత్త పాత్రల గురించి చాలా సరదాగా, నిజాయితీగా మాట్లాడారు. ఈ సంభాషణ ఆయనకు సినిమాలపై ఉన్న తపనను.. నిరంతరం తనను తాను కొత్తగా ఆవిష్కరించుకోవాలనే కోరికను మరోసారి బయటపెట్టింది. ఈ వేడుకలో ముఖ్యంగా అపజయమెరుగని సక్సెస్‌ఫుల్ దర్శకుడు అనిల్ రావిపూడితో జగపతి బాబు సరదా సంభాషణ అందరినీ ఆకట్టుకుంది. అనిల్ రావిపూడి మార్క్ కామెడీకి తాను పెద్ద అభిమానినని .. భవిష్యత్తులో తనతో కలిసి పనిచేయాలనే ఆసక్తిని చూపించారు జగపతి బాబు. ఇటీవల వరుసగా చేస్తున్న సీరియస్, విలన్ పాత్రల నుండి కాస్త విరామం కావాలని... తన మైండ్ రిలాక్స్ అయ్యేలా మళ్లీ ఒక మంచి కామెడీ లేదా వినోదాత్మక పాత్ర చేయాలని గట్టిగా కోరుకుంటున్నట్లు అనీల్ రావిపూడికి చెప్పారు. ాానజవతీఅంవఎవత్ జగపతి బాబు కోరికపై స్పందించిన దర్శకుడు అనిల్ రావిపూడి గతంలో జరిగిన ఒక ఆసక్తికరమైన సంఘటనను గుర్తుచేసుకున్నారు. ఒకసారి జగపతి బాబు గారు తనకు ఫోన్ చేసి అర్జెంట్‌గా ఇంటికి పిలిపించారని చెప్పారు. తాను ఎప్పుడూ సీరియస్ రోల్స్ మాత్రమే చేస్తున్నానని.. ఈసారి ఎలాగైనా ఒక మంచి హిలేరియస్ ఎంటర్‌టైనర్ స్క్రిప్ట్ చేయాలని జగపతి బాబు తనతో అన్నట్లు అనిల్ వివరించారు. ఆ సమయంలో ఆ ప్రాజెక్ట్ కార్యరూపం దాల్చకపోయినా అతి త్వరలోనే తమ కలయికలో ఒక అవుట్ అండ్ అవుట్ వినోదాత్మక చిత్రం పక్కాగా ఉంటుందని అనిల్ రావిపూడి స్వయంగా జగపతి బాబుకు మాట ఇచ్చారు. ఆ తర్వాత యాంకర్ జగపతి బాబు సుదీర్ఘ సినీ ప్రయాణాన్ని ప్రస్తావిస్తూ.. ఆయన పని చేసిన దర్శకులలో వదలకుండా మళ్లీ మళ్లీ సినిమా చేయాలనిపించే ఆ ఒక్క దర్శకుడు ఎవరని ప్రశ్నించారు. దీనికి జగపతి బాబు ఏమాత్రం తడుముకోకుండా.. ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయకుండా టక్కున సంచలన దర్శకుడు రామ్ గోపాల్ వర్మ (ఆర్జీవీ) పేరు చెప్పారు. ఈ సమాధానం వినగానే అక్కడున్న వారంతా ఎంతో ఉత్సాహపడ్డారు. వీరిద్దరి కలయికలో వచ్చిన -గాయం- వంటి క్లాసిక్ సినిమాలు తెలుగు చిత్రసీమలో ఎలాంటి సంచలనాలు సృష్టించాయో ఈ సమాధానం మరోసారి గుర్తుచేసింది. మొత్తంమీద ఈ చిన్న సంభాషణ జగపతి బాబులోని నిత్య అన్వేషకుడైన నటుడిని మనకు పరిచయం చేసింది. ఒకవైపు అనిల్ రావిపూడి వంటి నేటి తరం కమర్షియల్ దర్శకులతో కలిసి వినోదాత్మక పాత్రలు చేయాలనే తపన... మరోవైపు తన కెరీర్‌ను మలుపు తిప్పిన రామ్ గోపాల్ వర్మ వంటి అనుభవజ్ఞులైన దర్శకులపై ఉన్న అపారమైన గౌరవం ఆయన మాటల్లో స్పష్టంగా కనిపించాయి. జగపతి బాబు తదుపరి చిత్రాల కోసం ఎదురుచూస్తున్న ప్రేక్షకులకు ఆయన మళ్లీ కామెడీ పాత్రల్లోకి తిరిగి రాబోతున్నారనే వార్త ఎంతో ఆనందాన్ని ఇస్తోంది.

## తమన్, డీఎస్పీ ఎం అనిరుధ్, అభ్యంకర్.. ఏంటి కథ?




టాలీవుడ్ లో సంగీత దర్శకుల గురించి చర్చ వస్తే ఒకప్పుడు దేవిశ్రీ ప్రసాద్, తమన్ పేర్లే ఎక్కువగా వినిపించేవి. స్టార్ హీరోల సినిమాల నుంచి చిన్న చిత్రాల వరకు వీరి హవా కొనసాగింది. అయితే ఇప్పుడు పరిస్థితి కాస్త మారుతున్నట్లు కనిపిస్తోంది. అనిరుధ్ రవిచందర్, సాయి అభ్యకంర్ వంటి యువ సంగీత దర్శకులపై మ్యూజిక్ లవర్స్, సినీ ప్రియుల్లో ప్రత్యేక చర్చ జరుగుతోంది. దీంతో అనిరుధ్, అభ్యంకర్– తమన్, డీఎస్పీకి డిఫరెన్స్ ఏంటనే ప్రశ్న కూడా వినిపిస్తోంది. అయితే దీనికి ఆన్సర్ టాలెంట్ లో కాదు. ఎందుకంటే తమన్, డీఎస్పీ ఇద్దరూ ఎన్నో బ్లాక్ బస్టర్ ఆల్బమ్స్ ఇచ్చిన సంగీత దర్శకులు. ఎన్నో పాటలు, బ్యాక్ గ్రౌండ్ స్కోర్లతో తమ స్టామినా ఏంటో నిరూపించుకున్నారు. కానీ ప్రేక్షకులు మాత్రం ఎప్పటికప్పుడు కొత్తదనాన్ని వెతుకుతూనే ఉంటారు. నిజానికి సినీ పరిశ్రమలో ఒక విషయం ఎప్పటినుంచో కనిపిస్తోంది. కొత్తగా వచ్చిన టాలెంట్ పై ప్రత్యేక ఆసక్తి ఉంటుంది. కొత్త దర్శకుడు, కొత్త హీరో, కొత్త హీరోయిన్, కొత్త సంగీత దర్శకుడు.. ఎవరైనా సరే స్టార్టింగ్ లో ఎక్కువ చర్చకు వస్తారు. ఎందుకంటే వారి నుంచి ఏదో కొత్తదనం వస్తుందనే ఆసక్తి ప్రేక్షకుల్లో ఉంటుంది. అనిరుధ్ విషయంలో కూడా అదే జరిగింది. తమిళంలో ఇప్పటికే స్టార్ కంపోజర్ అయినప్పటికీ తెలుగు ప్రేక్షకులకు ఆయన సంగీతం కొత్త ఎక్స్పీరియన్స్ ఇచ్చింది. ముఖ్యంగా బ్యాక్ గ్రౌండ్ స్కోర్, మాస్ బీట్స్, యూత్ ను ఆకట్టుకునే ట్యూన్స్ తో ప్రత్యేక గుర్తింపు సంపాదించారు. ప్రస్తుతం పెద్ద సినిమాలకు అనిరుధ్ పేరు ఫస్ట్ సెలక్షన్ గా మారడం కూడా అందుకే. ఇక సాయి అభ్యంకర్ విషయానికి వస్తే, ఇంకా కెరీర్ స్టార్టింగ్ స్టేజ్ లోనే ఉన్నప్పటికీ ఆయన పేరు చర్చల్లో నిలుస్తోంది. కొత్త జెనరేషన్ కు దగ్గరగా ఉండే మ్యూజిక్ స్టైల్, సోషల్ మీడియాలో మంచి గుర్తింపు వంటి అంశాలు ఆయనపై ప్రత్యేక దృష్టి పడేలా చేస్తున్నాయి. మరోవైపు తమన్, డీఎస్పీ పరిస్థితి భిన్నంగా ఉంది. వీరిద్దరూ ఇప్పటికే చాలా సంవత్సరాలుగా ఇండస్ట్రీలో కొనసాగుతున్నారు. ప్రేక్షకులు కూడా వారి సంగీతాన్ని బాగా తెలుసుకున్నారు. అందుకే వారి నుంచి మంచి అవుట్ పుట్ వచ్చినా అది సహజంగానే తీసుకుంటారు. అదే కొత్తవాళ్ల నుంచి చిన్న హిట్ వచ్చినా అది పెద్ద చర్చగా మారుతుంది. అయితే ఎప్పుడైనా ప్రతి జనరేషన్ తన కొత్త టాలెంట్ ను ముందుకు తీసుకువస్తుంది. కొత్త అవుట్ పుట్ వస్తూనే ఉంటుంది. ఆ కొత్తదనమే మొదట అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. కొంతకాలం పాటు అందరూ వారి గురించే మాట్లాడతారు. అయితే సవాళ్లు తట్టుకుని నిలబడటం మాత్రం మరో విషయం. అందుకే అనిరుధ్, అభ్యంకర్ పై ప్రస్తుతం కనిపిస్తున్న క్రేజ్ ను తమన్, డీఎస్పీలతో పోల్చి చూడాల్సిన అవసరం లేదు. ఒకరు కొత్తదనానికి సింబల్ అయితే, మరొకరు ఎక్స్పీరియన్స్ కు మారుపేరు. ప్రస్తుతం ప్రేక్షకుల చూపు యువ సంగీత దర్శకులపై ఉన్నా, టాలీవుడ్ మ్యూజిక్ వరల్డ్ లో తమన్, డీఎస్పీ వంటి సీనియర్ల స్థానాన్ని మాత్రం ఎవరూ తక్కువ చేసి చూడలేరు.

GODAVARI BHAVISHATH
VAARTHA
GODAVARI SPECIAL BULLITIN

# Delhi HC to Hear Plea on Sonam Wangchuk's Health on Thursday




The Delhi High Court on Wednesday agreed to hear on Thursday a public interest litigation (PIL) seeking urgent medical treatment and life-saving intervention for climate activist Sonam Wangchuk, whose indefinite hunger strike at Jantar Mantar entered its 18th day. Taking note of the urgency surrounding his deteriorating health, a Bench of Chief Justice D.K. Upadhyaya and Justice Tejas Karia deferred the hearing by a day due to the Delhi High Court Bar Association's ongoing abstention from work.

The petition seeks directions to the Union government and the Delhi government to ensure immediate medical treatment for Wangchuk, initiate dialogue with him on the issues raised during the protest, and take all necessary steps to safeguard his life. According to the plea, Wangchuk has lost around 8.25-8.5 kg since beginning the fast and is suffering repeated episodes of low blood sugar, dizziness, severe muscle loss and extreme weakness.

Citing a newspaper report published on July 14, the petitioner argued that Wangchuk's condition has deteriorated to the extent that his life could be at serious risk if the hunger strike continues. The urgency application submitted before the High Court states that the matter concerns the life of a public activist and that immediate judicial intervention is necessary to prevent irreparable harm.

Wangchuk joined the agitation launched by the Cockroach Janta Party (CJP) on June 28, demanding accountability over alleged irregularities in the NEET examination and the resignation of Union Education Minister Dharmendra Pradhan. The organisation has alleged that repeated examination glitches have shattered students' faith in the country's competitive examination system. It has also unveiled a five-point examination reform charter seeking greater transparency and accountability in national entrance tests.

The CJP has announced a peaceful march to Parliament on July 20, the opening day of the Monsoon Session, urging students, parents and citizens across the country to participate. In an appeal posted on social media, Wangchuk said Parliament was the appropriate forum to raise the concerns of students and called on people from across India to join the march. Health Concerns Intensify Supporters claim Wangchuk's physical condition has worsened steadily over the past two weeks. According to CJP founder Abhijeet Dipke, the activist is suffering from severe muscle loss and remains in "immense pain" but has refused to end his fast. The PIL notes that Wangchuk's repeated episodes of hypoglycaemia, coupled with rapid weight loss, require immediate medical attention. The petition argues that despite the alarming deterioration in his health, authorities have failed to respond adequately, making judicial intervention essential. Political Leaders Appeal for Dialogue As concerns mounted, leaders across the political spectrum appealed both to Wangchuk to end his fast and to the government to initiate dialogue. Congress MP Shashi Tharoor issued an open letter urging Wangchuk to call off the hunger strike, saying he had already awakened the nation's conscience. Tharoor said Parliament, which reconvenes next week, provides the appropriate democratic platform to raise students' concerns. He also appealed to the government to engage with the protesters, describing dialogue as "an act of statesmanship, not weakness." Several other leaders, including Trinamool Congress chief Mamata Banerjee, Samajwadi Party president Akhilesh Yadav, Shiv Sena (UBT) chief Uddhav Thackeray and AAP national convenor Arvind Kejriwal, have also appealed to Wangchuk to end his fast while urging the Centre to address the protesters' demands. Thackeray has announced plans to visit Jantar Mantar on July 20 and called upon Congress leader Rahul Gandhi and others to extend support to the students' movement. Celebrities Extend Support The protest has also received support from several prominent personalities. Actor Swara Bhasker visited Wangchuk at Jantar Mantar and expressed solidarity with the ongoing agitation through social media. Comedian Vir Das urged the government to engage in dialogue, saying any citizen undertaking such a prolonged hunger strike deserved to be heard. Veteran actor Zeenat Aman appealed to the government not to "sit back and watch one of India's greatest minds be sacrificed," while actor Omi Vaidya also voiced concern over Wangchuk's declining health. Meanwhile, a viral social media video by food vlogger Aayush Sapra, in which he reviewed snacks being served at the protest venue and joked about Wangchuk's fast, sparked widespread criticism online, with many users calling the content insensitive and disrespectful. As the hunger strike enters its third week, all eyes are now on the Delhi High Court and the government's response, with supporters warning that any further delay in medical intervention or dialogue could have irreversible consequences.

# Fresh US Strikes Hit Iran's Bushehr Port City World

resh US strikes hit Iran's southern port city of Bushehr, home to the country's only civilian nuclear plant, state news agency IRNA reported on Wednesday. "The American enemy attacked three locations in Bushehr today," the city governor, Mohammad Mozafari told IRNA, the day after another attack as Washington and Tehran stepped up their military confrontation.

\

# BRICS Labour Ministers Meet in Hyderabad to Shape Future of Work




Hyderabad: The BRICS Labour and Employment Ministers' meeting was successfully held in Hyderabad under India's BRICS Chairship 2026, bringing together Ministers, Heads of Delegation, representatives of BRICS member countries, workers' and employers' organizations, and knowledge partners to deliberate on key issues shaping the future of work. The meeting was convened under India's Chairship theme, "Building for Resilience, Innovation, Cooperation and Sustainability," and focused on advancing collective action in the areas of social protection, labour market formalization, women's workforce participation, skills development, and the use of digital technologies for inclusive and resilient labour markets

Welcoming delegations to Hyderabad, Union Minister of Labour and Employment, Dr. Mansukh Mandaviya said India's Chairship has been guided by the vision of Prime Minister Narendra Modi, approached with a 'people-centric' approach and in the spirit of 'Humanity First'. Highlighting India's own reform journey, the Minister said India consolidated 29 outdated labour laws into four modern Labour Codes in November 2025, marking a landmark reform that creates a worker-centric ecosystem for India's 1.4 billion citizens. The Minister noted that the e-Shram portal has enabled unique identification, de-duplication and seamless access to welfare benefits for over 317 million registered unorganised workers. The National Career Service portal, he said, combines job-matching, skills mapping and counselling, with the flexible design of India's digital platforms allowing rapid expansion of services to new worker categories such as platform workers. India has also shared this technology with partner countries, including Mauritius, he added.

Dr. Mandaviya underlined India's consistent initiatives to strengthen international labour mobility by connecting its skilled, future-ready workforce with emerging global opportunities. He noted that India today hosts more than 2,100 Global Capability Centres employing 2.35 million professionals and generating nearly USD 98 billion in annual revenue. The Minister emphasised that BRICS shares a responsibility to shape a future of work that is productive and equitable. "This forum provides a unique opportunity for the Global South to shape solutions that are practical, inclusive and people-centric," he emphasised.

# Punjab Farmers Stage Motorcycle March Against India-US Trade Deal



Hoshiarpur: Farmers took out a motorcycle march on Wednesday here to protest against the proposed India-US trade deal, alleging it would adversely impact the country's farming sector. The march was taken out on a call given by different farming bodies under the banner of 'Desh Bachao Morcha' in Punjab. The march was taken out by the Kisan Mazdoor Sangharsh Committee (Piddi Group). Led by the outfit's district president Paramjit Singh Bhulla and district general secretary Kuldip Singh Begowal, the march commenced after an 'ardas' (prayer) at Gurdwara Pull Pukhta Sahib near Tanda and passed through Tanda, Dasuya and Miani. The protesters later reached the office of Dasuya Sub-Divisional Magistrate (SDM) Kanwaljit Singh and submitted a memorandum addressed to the prime minister, demanding the immediate withdrawal of the proposed India-US trade agreement. In the memorandum, the protesters alleged that the proposed trade pact would adversely affect farmers, agricultural labourers, livestock rearers, small traders and micro industries.

They claimed the agreement would allow cheaper agricultural imports into India, affecting domestic farm incomes and the country's agricultural economy. Addressing a gathering, Bhulla alleged that the proposed trade agreement would be detrimental to farmers, particularly small and marginal cultivators, by exposing them to competition from cheaper imported agricultural produce. The protesting farmers claimed that the agreement would prove to be a "death decree" for farmers, asserting that it would not be acceptable under any circumstances.

Bhulla also criticised the Punjab government's land pooling policy, alleging that it would divert fertile agricultural land for residential and commercial projects, reduce cultivable land and adversely affect the livelihood of farming families. He further claimed the policy would primarily benefit large builders and real estate companies. The protesters raised slogans against the Centre and the Punjab government and urged farmers, agricultural labourers and the youth to unite over issues concerning the farming sector.

# సాగునీటి పరిస్థితులపై సమీక్ష సమావేశం

### ఎమ్మెల్యే ప్రభుత్వ విఫ్ దాట్ల సుబ్బరాజు



ఐ. పోలవరం జులై 15 ( జియస్ బి వార్త) : ముమ్మిడివరం నియోజకవర్గ పరిధిలోని సాగునీటి పరిస్థితులు, రైతులకు నీటి సరఫరా చేపట్టాల్సిన ముందస్తు చర్యలపై గౌరవ ప్రభుత్వ విప్ మరియు ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు నీటి సంఘం అధ్యక్షులు మరియు జల వనరుల శాఖ (ఇరిగేషన్) డీఈ గారితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు మాట్లాడుతూ, ప్రస్తుతం వాతావరణ పరిస్థితుల కారణంగా వర్షపాతం తక్కువగా నమోదవుతున్న నేపథ్యంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సమగ్ర ప్రణాళికతో సాగునీటి సరఫరా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కాలువల నిర్వహణ, నీటి వినియోగంపై నిరంతర పర్యవేక్షణ, అవసరమైన మరమ్మతు పనులు సకాలంలో పూర్తి చేయడంతో పాటు ప్రతి రైతుకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వ్యవసాయ అవసరాలకు అనుగుణంగా నీటి పంపిణీ వ్యవస్థను సమర్థవంతంగా అమలు చేసి, పంటలకు ఎలాంటి నష్టం కలగకుండా చూడాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో నీటి సంఘాల అధ్యక్షులు, జల వనరుల శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఆలయ పునః నిర్మాణ పనులు పరిశీలించిన దాట్ల సుబ్బరాజు



ఐ. పోలవరం జులై 15( జియస్ బి వార్త)మురమళ్ళ: నిత్య కళ్యాణం పచ్చతోరణంగా విరాజిల్లుతున్న శ్రీ భద్రకాళి సమేత శ్రీ వీరేశ్వర స్వామి వారి ఆలయ పునః నిర్మాణ పనులు ముమ్మిడివర శాసనసభ్యులు ప్రభుత్వ విప్ శ్రీ దాట్ల సుబ్బరాజు బుధవారం పరిశీలించారు. ప్రస్తుతం గర్భాలయ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, పూర్తి పారదర్శకతో నిర్ణీత సమయానికి పూర్తి చేయాలని ఆదేశించారు. వీరి వెంట చైర్మన్ దాట్ల రామకృష్ణం రాజు, అసిస్టెంట్ కమీషనర్ వి.సత్యనారాయణ, అర్చకులు బ్రహ్మశ్రీ యనమండ్ర సత్య సీతారామ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

## ముద్రగడతో నిలువెత్తు బంధానికి నిదర్శనంగా పాడె మోసిన వైయస్ జగన్..!



కిర్లంపూడి (జిఎస్ బి వార్త) : కాపు ఉద్యమ నేత, మాజీ మంత్రి, వైయస్ఆర్ సీపీ పి ఏ సీ సభ్యులు ముద్రగడ పద్మనాభం స్వగృహానికి వెళ్లి ఆయన భౌతికకాయానికి నివాళులు అర్పించిన వైయస్ జగన్. ముద్రగడ కోరిక మేరకు ఆయన ఇంటి ఆవరణలోనే కుటుంబ సభ్యులు అంత్యక్రియల్ని నిర్వహించగా.. ముద్రగడతో బంధాన్ని గుర్తు చేసుకుంటూ పాడె మోసిన వైయస్ జగన్, శాసనమండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ, పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దాపురం డిడిఓ గా కర్రె స్వప్న

కాకినాడ, (జిఎస్ బి వార్త ) : పిఠాపురం ఎంపీడీవో గా పనిచేస్తున్న కర్రె స్వప్న పదోన్నతపై పెద్దాపురం డిడిఓ గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా బుధవారం ఆమె కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.



# ఉద్యాన పంటల అభివృద్ధికి ప్రభుత్వం కృషి: కాకినాడలో అవగాహన సదస్సు



కాకినాడ, జూలై 15 జి ఎస్ బి వార్త : ఉద్యాన పంటల ఉత్పత్తి నుండి మార్కెటింగ్, ఎగుమతుల వరకు క్లస్టర్ల వారీగా సమగ్ర అభివృద్ధిని సాధించడమే లక్ష్యంగా ప్రభుత్వం క్లస్టర్ అభివృద్ధి పథకాన్ని అమలు చేస్తోందని జిల్లా ఉద్యాన అధికారి టి.వి.సిరిల్ తెలిపారు. కాకినాడ కృషి భవన్‌లో నిర్వహించిన ఉద్యాన పంటల సాగు అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ పథకం అమలవుతోందని ఆయన పేర్కొన్నారు. రైతుల ఆదాయ వృద్ధికి పెద్దపీట ఈ సదస్సులో డాక్టర్ వై.విద్యాశంకర్ మాట్లాడుతూ జాతీయ ఉద్యాన మండలి (చీఎదీ) ద్వారా ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఎంపిక చేసిన క్లస్టర్లలో ప్యాక్ హౌస్‌లు, శీతల గిడ్డంగులు (కోల్డ్ స్టోరేజ్), విలువ ఆధారిత ప్రాసెసింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇస్తున్నామని వివరించారు. ఈ పథకం ద్వారా రైతుల ఆదాయం పెరగడమే కాకుండా, నాణ్యమైన ఉ త్పత్తులకు దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో మెరుగైన ధరలు లభిస్తాయని స్పష్టం చేశారు.

మామిడి, జీడిమామిడి తోటల్లో యాజమాన్య పద్ధతులు ప్రస్తుత జూన్, జూలై నెలల్లో మామిడి, జీడిమామిడి తోటల్లో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులపై ప్రధాన శాస్త్రవేత్త సునీత రైతులకు అవగాహన కల్పించారు. ఈ ఏడాది ఎల్ నినో ప్రభావం ఉన్నందున, నేలలో తేమ శాతాన్ని కాపాడుకోవడం ఎంతో ముఖ్యం. కొమ్మల కత్తిరింపు: కొమ్మలను కత్తిరించిన భాగాల్లో తెగుళ్లు ఆశించకుండా కాపర్ ఆక్సీ క్లోరైడ్ పూయాలి. మొక్క మొదళ్లకు బోర్డాక్స్ పేస్ట్ రాయడం ద్వారా తెగుళ్ల బారి నుండి రక్షించుకోవచ్చు. పంటల్లో వచ్చే వివిధ రకాల తెగుళ్ళు, పురుగుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను కూడా ఆమె రైతులకు వివరించారు. మైక్రో ఇరిగేషన్‌లో సరికొత్త సాంకేతికత సూక్ష్మ నీటి పారుదల శాఖ అధికారి ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో బిందు (డ్రిప్), తుంపర (స్ప్రింక్లర్) సేద్యం పథకాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నీటి సంరక్షణతో పాటు అధిక దిగుబడుల కోసం మైక్రో ఇరిగేషన్‌లో అందుబాటులోకి వచ్చిన సరికొత్త ఆటోమేషన్ సాంకేతికతను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ముద్రగడను మరువని కోరుకొండ ..

### నరసన్న ఆలయం దత్తతలో కీలక పాత్ర..



కోరుకొండ జూలై 15 (జి ఎస్ బి వార్త) : మాజీ మంత్రి, కాపు ఉద్యమ నేత, మడమ తిప్పని పోరాట యోధుడు ముద్రగడ పద్మనాభం మృతి కోరుకొండ వాసులను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. గతంలో ఈ గ్రామంతో ఆయనకు పెద్దగా పరిచయాలు లేనప్పటికీ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని ముద్రగడ 2010లో దర్శించుకోవడానికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన కొండపైకి ఎక్కి స్వామి వారిని దర్శించుకున్నారు. ఇదే సందర్భంలో ఆలయం వైభవం కోల్పోయి నిరాధారణతో ఉన్న విషయాన్ని ఆయన గుర్తించి అక్కడ అర్చకత్వంలో ఉన్నటువంటి దివంగత అర్చకుడు సుబ్రహ్మణ్యం అనే అర్చక స్వామిని ఆలయం యొక్క స్థితిగతుల గూర్చి అడిగారు. సదరు అర్చకుడు ఆలయం నకు వచ్చే ఆదాయం సరిపోవటం లేదని ఏ విధమైన అభివృద్ధి లేకుండా ఉందని ఆలన పాలన లేకుండా ఆలయం ఉందని ముద్రగడకు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద నుండి సంబంధిత ఎండోమెంట్ ఉన్న తాధికారులతోనూ, అన్నవరం దేవస్థానం అధికారులతోనూ మాట్లాడి కోరుకొండ నరసన్నను దత్తత తీసుకోమని ఆయన చెప్పడం జరిగింది. ఈ చెప్పే సమయానికి ఆయన ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రి లాంటి పదవులు ఏమీ లేవు. అయినప్పటికీ ముద్రగడ పలుకుబడితో, నాయకత్వ విధానముతో స్వామివారిని అన్నవరం దేవస్థానం దత్తత తీసుకుంది.కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయాన్ని అన్నవరం దేవస్థానం నకు దత్తత ఇవ్వటంలో ముద్రగడ పద్మనాభం యొక్క కృషిని కోరుకొండ గ్రామస్తులు, లక్ష్మీనరసింహస్వామి భక్తులు నిత్యము స్మరించుకుంటూనే ఉంటారు.

## దుర్గాబాయ్ దేశముఖ్ కు ఘన నివాళి.



కాకినాడ (జిఎస్ బి వార్త): ఆల్ ఇండియా విమెన్ కాన్ఫరెన్స్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధురాలు, పద్మవిభూషణ్ శ్రీమతి దుర్గాబాయ్ దేశముఖ్ జయంతి సందర్భంగా సంస్థ అధ్యక్షురాలు ఎంవి. భారత లక్ష్మీ, ఉపాధ్యక్షురాలు మీనాక్షి, సభ్యులు ఘన నివాళులు అర్పించారు.స్థానిక గాంధీనగర్ పార్కులో దేశముఖ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈసందర్భంగా ఆమె స్ఫూర్తిని,స్త్రీ అభ్యుదయం కొఱకు ఆమె చేసిన పోరాట పటిమను కొనియాడారు. సంస్థ తరపున 2010లో దేశముఖ్ విగ్రహం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఢిల్లీ కేంద్రంగా ఆల్ ఇండియా విమెన్ కాన్ఫరెన్స్ సంస్థ పనిచేస్తోందని తెలిపారు.కార్యక్రమంలో కోశాధికారి పద్మజ వాణి, డాక్టర్. రత్నగిరి ఉష, పద్మజ, శ్రీదేవి, దుర్గాశీబ,తురగా సూర్యారావు, రఘురామ్, మాకినీడి సూర్య భాస్కర్, పార్కు పారిశుద్ధ్య మహిళా కార్మికులు పాల్గొన్నారు.

## 17 న ఉప్పాడ మత్స్యకార గ్రామంలో భారత తీర రక్షక దళం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం:

### డిప్యూటీ కమాండెంట్ శ్రేయాస్ గోఖలేలి

కాకినాడ,జూలై 15:(జిఎస్ బి వార్త) : భారత తీర రక్షక దళ స్థావరం,కాకినాడ వారి ఆధ్వర్యంలోమత్స్యకారులు మరియు వారి కుటుంబ సభ్యుల కోసం ప్రత్యేక ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు డిప్యూటీ కమాండెంట్ శ్రేయాస్ గోఖలే ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ మరియు మత్స్యకార మంత్రిత్వ శాఖల ఉమ్మడి భాగస్వామ్యంతో తీర రక్షక దళ సామాజిక సేవా మరియు ఆరోగ్య సంక్షేమ కార్యక్రమాలలో భాగంగా ఈ ఉ చిత శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని జూలై 17, 2026 న ఉ ప్పాడ గ్రామంలోని మత్స్యకార కమ్యూనిటీ హాల్‌లో ఉదయం 09:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు నిర్వహించనున్నట్లు డిప్యూటీ కమాండెంట్ వివరించారు. ఈ శిబిరంలో అర్హులైన వైద్యుల ద్వారా ఉచితంగా సాధారణ వైద్య పరీక్షలు, స్త్రీల ప్రసూతి మరియు గైనకాలజీ పరీక్షలు, కంటి వైద్య పరీక్షలతో పాటు సాధారణ శారీరక రుగ్మతలకు సంబంధించిన ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు అందజేస్తామని స్పష్టం చేశారు. ఉప్పాడ మరియు దాని చుట్టుపక్కల ప్రాంతాలలోని మత్స్యకార కుటుంబాల ప్రజలందరూ ఈ ఉచిత వైద్య శిబిర అవకాశాన్ని తప్పక ఉపయోగించుకోవాలని డిప్యూటీ కమాండెంట్ శ్రేయాస్ గోఖలే విజ్ఞప్తి చేశారు.

# ఖరీఫ్ లో ప్రణాళిక

### -సాగునీరు వృధా కాకుండా మండల స్థాయిలో రెవెన్యూ, వ్యవసాయం, ఇరిగేషన్ శాఖలతో కూడిన అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలి.. -జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్



కాకినాడ, (జిఎస్ బి వార్త ) : ఖరీఫ్ లో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళిక ప్రకారం సాగునీరు పంపిణీ చేసి, ఆయకట్టు చివరి భూములకు నీరందించేలా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. బుధవారం కాకినాడ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్.. జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, అసిస్టెంట్ కలెక్టర్ ప్రియ తో కలసి వ్యవసాయం,ఇరిగేషన్ శాఖల అధికారులతో కలిసి క్షేత్రస్థాయి సిబ్బందితో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఏలేరు, పీబీసీ, గోదావరి ఆయకట్ల కింద రైతులకు షెడ్యూలు ప్రకారం సాగునీరు పంపిణీ, శివారు మండలాలకు సాగునీరు కొరత లేకుండా చూడటం వంటి అంశాలపై జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ ఈ సందర్భంగా అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ.. జిల్లాలో ఖరీఫ్ సాగు పనులను దృష్టిలో ఉంచుకుని, సాగునీటి పంపిణీని ఎంతో బాధ్యతతో చేపట్టాలన్నారు. ఏలేరు, పీబీసీ, గోదావరి ఆయకట్ల పరిధిలో సుమారుగా 1.88 ఎకరాలకు పూర్తిస్థాయిలో సాగునీరు అందించేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. ఈ ఆయకట్ల కింద ఉన్న రైతులందరికీ ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూలు ప్రకారం సాగునీరు పంపిణీని పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ సాగునీటి నిర్వహణలో లోపాలు తలెత్తకూడదని, రైతులు ఇబ్బందులు పడకుండా అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ఇందుకు మండల స్థాయిలో రెవిన్యూ, వ్యవసాయం, ఇరిగేషన్ శాఖ అధికారులతో కూడిన బృందం నిత్యం పర్యవేక్షణ చేసి సాగునీరు వృధా కాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా సాగునీటి కాలువలకు చివరన ఉండే శివారు మండలాలలోని రైతులకు నీటి కొరత ఏర్పడకుండా చూడటమే అత్యంత ప్రధానమని తెలిపారు. ప్రాముఖ్యంగా కరప, కాజులూరు, తాళ్ళరేవు, పెదపూడి మండలాల పరిధిలోని అధికారులు మరింత అప్రమత్తంగా ఉండి రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. నీటి ఎద్దడి తలెత్తే అవకాశం ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి,ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని ఇరిగేషన్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అందుబాటులో ఉంటూ, వారికి అవసరమైన సూచనలు సలహాలు అందించాలని కోరారు. వీడియో కాన్ఫరెన్స్ లో ఇరిగేషన్ ఈఈ శేషగిరిరావు, డీఈ రవికుమార్, వ్యవసాయ శాఖ ఏడీఏలు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ముద్రగడ మృతికి "పిల్లి" దంపతుల సంతాపం



కాకినాడ రూరల్, జూలై 15(జిఎస్ బి వార్త) : మాజీ ఎంపీ, సీనియర్ రాజకీయ నాయకుడు ముద్రగడ పద్మనాభం మృతి పట్ల మాజీ ఎమ్మెల్యే, టీడీపీ కాకినాడ రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జి పిల్లి అనంత లక్ష్మి సత్యనారాయణమూర్తి (సత్తిబాబు) దంపతులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. బుధవారం విడుదల చేసిన ప్రకటనలో వారు మాట్లాడుతూ, ముద్రగడ పద్మనాభం ఎంపీగా ఉన్న సమయంలో తాము ఎమ్మెల్యేగా ప్రజాప్రతినిధిగా పనిచేసిన రోజులను గుర్తు చేసుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయనతో కలిసి పనిచేసిన అనుభవాలు చిరస్మరణీయమన్నారు. రాజకీయాలకు అతీతంగా ఆయన అందరితో ఆప్యాయంగా, ఆత్మీయంగా మెలిగేవారని తెలిపారు. ప్రజాసేవ పట్ల ఆయనకు ఉన్న నిబద్ధత, ప్రజలతో మమేకమయ్యే తీరును ఎప్పటికీ మరువలేమన్నారు. ముద్రగడ పద్మనాభం ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## గుప్త నవరాత్రి వేడుకలు ప్రారంభం



పెదపూడి.(జి ఎస్ బి వార్త) : కాకినాడ జిల్లా పెదపూడి మండలం గొల్లలమామిడాడ బిక్కవోలు రోడ్డులో వెలసిన అయ్యప్ప ఆలయంలో వేంచేసి ఉన్న శ్రీ వారాహి అమ్మవారి గుప్త నవరాత్రి మహోత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. తెల్లవారుజామున నాలుగు గంటలకు వారాహి మాలలు ధరించిన భక్తులచే అమ్మవారి మూలవిరాట్ కు పంచామృత అభిషేకములు విశేషమైన పూజలు నిర్వహించి అనంతరం ఐదు గంటలకు ఆలయం నుండి మంగళ వాయిద్యములతో బయలుదేరి స్థానిక తుల్యభాగ నది తీరం నుండి పవిత్ర జలాలను తీసుకుని వచ్చి పండితులు పద్మనాభాచార్యులు, త్రిపాటి పాండే ఆధ్వర్యంలో కలశస్థాపన, వారాహి అమ్మవారి ఆవాహన, మహిళలచే సామూహిక కుంకుమార్చన కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం శ్రీమతి హేమలత మిత్రబృందముచే వారాహి గాయత్రి, వారాహి మూల మంత్రం, వారాహి సహస్ర నామావళి మొదలగు పారాయణ కార్యక్రమాలను అద్భుతంగా ఆలపించారు. భక్తులకు పప్పు రామకృష్ణారెడ్డి ప్రసాద వినియోగం చేయగా వారాహిమాలదారులకు భక్తులకు ఆర్ ఏ ఆర్ కే చౌదరి అన్న ప్రసాద వితరణ చేశారు. వారాహి అమ్మవారి నామస్మరణతో గొల్లలమామిడాడ ఆధ్యాత్మిక శోభతో దేదీప్యమానంగా ప్రత్యేక సువర్ణ రజత ఆభరణములతో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు నిర్వహించినట్లు ఆలయ ప్రతినిధి లయన్ ద్వారంపూడి యువ రాజారెడ్డి తెలియచేశారు ఈ నవరాత్రులలో ప్రతి ఒక్క భక్తులు అమ్మవారిని ఉదయం 5 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు దర్శించుకోవచ్చునని భక్తులు గోత్రనామాలు మీద పూజలు నిర్వహించబడునని పూజలో పాల్గొనే భక్తులు ఉదయం సాయంత్రం ఆలయానికి విచ్చేసి పూజలో స్వయంగా పాల్గొనవచ్చునని తెలియజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సత్తి భగవాన్ రెడ్డి, కార్యదర్శి మండ రాజారెడ్డి, కోశాధికారి డి ఆర్ కె రెడ్డి, ఎన్వివి రామారెడ్డి,సత్తి సుబ్బారెడ్డి, మోహన రెడ్డి ,భాస్కర్ రెడ్డి ,కొండారెడ్డి ,చిన్న గురువు వెంకటకృష్ణారెడ్డి ,చంద్రమౌళి, వీరబాబు కమిటీ సభ్యులు వారాహి అమ్మ మాలదారులు భక్తులు పాల్గొన్నారు.

